

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 7, అక్టోబర్ 2026 16 పేజీలు

కొత్తగట్టు వద్ద ర్యాంపు నిర్మాణం చేపట్టాలి



2లో

నకిలీ చేనేత సర్టిఫికెట్లతో పింఛన్ల



2లో

బీర్పూర్‌లో పింఛన్ల వెరిఫికేషన్‌పై అనుమానాలు..

దళారుల హస్తంపై ఆరోపణలు.. క్షేత్రస్థాయి రీవెరిఫికేషన్‌కు ప్రజల డిమాండ్

బీర్ పూర్ ప్రభాత వార్త.జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో పింఛన్ల దరఖాస్తుల పరిశీలన ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో చేనేత పింఛన్ల అర్హత, ధ్రువపత్రాల జారీపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది దరఖాస్తుదారులు చేనేత ధ్రువపత్రాలు ఎలా పొందారు? వారు వాస్తవంగా చేనేత వృత్తిలో ఉన్నారా? అనే అంశాలపై స్థానికంగా చర్చ జరుగుతోంది.కొంతమంది మధ్యవర్తులు డబ్బులు తీసుకుని చేనేత ధ్రువపత్రాలు ఇప్పించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అలాంటి ధ్రువపత్రాల ఆధారంగా పింఛన్లకు దరఖాస్తు చేసుకున్నారా? ధ్రువపత్రాలు నిబంధనల ప్రకారమే జారీ అయ్యాయా? అనే అంశాలపై అధికారుల స్థాయిలో స్పష్టత రావాల్సి ఉంది.చేనేత ధ్రువపత్రాల జారీపై విచారణకు డిమాండ్!చేనేత ధ్రువపత్రాలు ఎక్కడి నుంచి జారీ అయ్యాయి? ఎవరి పరిశీలన అనంతరం మంజూరయ్యాయి? దరఖాస్తుదారులు వాస్తవంగా చేనేత వృత్తి చేస్తున్నారా? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మహిళా సంఘ నిధుల గోల్‌మాల్..

18లక్షల 29వేలు దుర్వినియోగం..

అధికారుల ఎదుట బాధితులు ఆవేదన..

జమ్మికుంట,హుజురాబాద్, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెబుతూ, ఋణాలు మంజూరు చేసి వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడుతుంటే కొందరు దానిని ఆసరాగా తీసుకుని మహిళా సంఘాల సభ్యుల నిధులను స్వాహా చేస్తున్న వైనం.. అక్షరాల ఇక్కడ అదే జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం బిజిగిరిషరీఫ్, పాపయ్యపల్లి, గ్రామాలలో గల మూడు మహిళా సంఘాలకు సంబంధించిన నిధులు సుమారు 18లక్షల 29వేల రూపాయలు సంఘ సభ్యులకు తెలియకుండా దుర్వినియోగం చేసారని కరీంనగర్ జిల్లా డిఆర్‌డిఏ అధికారులకు ఫిర్యాదు చేయగా,సంబంధిత అధికారులు మండలంలోని వెలుగు కార్యాలయంలో గత మూడు రోజులుగా విచారణ చేపట్టారు. మహిళా సంఘాల ఖాతాలకు సంబంధించిన లావాదేవీలు, రుణాలు తిరిగి చెల్లింపులు పలు అంశాలపై సభ్యులకు పూర్తి సమాచారం లేకుండానే సిఏ రమ్య నిధులు వినియోగించారని పలువురు సభ్యులు ఆరోపించారు.



2లో

ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా,

పకడ్బందీగా పూర్తి చేయాలి

అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు

బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి నోటీసులు, దరఖాస్తుల పూర్తి చేయాలి

ఫారం6,7,8 దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి..

70 శాతం పనులు పూర్తి చేసినందుకు ప్రత్యేక అభినందనలు :

ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హులైన లేదా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పేర్లపై చట్టబద్ధమైన విధానాలను అనుసరిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు.



2లో

ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలి

అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు

బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి నోటీసులు, దరఖాస్తుల పూర్తి చేయాలి

ఫారం6,7,8 దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి..

70 శాతం పనులు పూర్తి చేసినందుకు ప్రత్యేక అభినందనలు : ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హులైన లేదా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పేర్లపై చట్టబద్ధమైన విధానాలను అనుసరిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి మాట్లాడుతూఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. హెల్ప్‌డెస్క్‌ల వద్దకు వచ్చే ఓటర్లకు దరఖాస్తుల విధానం, అవసరమైన పత్రాలు, నోటీసులకు సంబంధించిన వివరాలను స్పష్టంగా తెలియజేసి, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని సూచించారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో పోస్టర్లు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటివరకు సుమారు 70 శాతం పనులు పూర్తయ్యాయని అభినందించారు. అలాగే మిగిలిన 30 శాతం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. రానున్న దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో చివరి నిమిషంలో పనులపై ఒత్తిడి పెరగకుండా ముందస్తు ప్రణాళికతో పనులను వేగవంతం చేయాలని తెలిపారు. చివరి నిమిషంలో హడావుడిగా పనులు చేపట్టడం వల్ల పొరపాట్లు జరిగే అవకాశం ఉన్నందున ముందుగానే పెండింగ్ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంలో సరైన డాక్యుమెంటేషన్ ఉండేలా చూడాలని, అన్ని గణాంకాలు, వివరాలు పరస్పరం సరిపోలే విధంగా రీకన్సిలియేషన్ పూర్తి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ చట్టబద్ధమైన బాధ్యతతో కూడుకున్నదని, భవిష్యత్తులో ఏదైనా పరిశీలన లేదా న్యాయపరమైన సమీక్షకు గురయ్యే అవకాశం ఉన్నందున రికార్డుల నిర్వహణలో అత్యంత జాగ్రత్త వహించాలని తెలిపారు.ఓటర్ల పేర్ల తొలగింపు ప్రక్రియ అత్యంత సున్నితమైన అంశమని, ప్రతి డిలీషన్‌ను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే చర్యలు చేపట్టాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ సూచించారు. సంబంధిత వ్యక్తులకు చట్టబద్ధమైన నోటీసులు అందించి, అవసరమైన సందర్భాల్లో విచారణకు తగిన సమయం కల్పించిన తరువాత మాత్రమే తదుపరి చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా అర్హత కలిగిన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చేందుకు ఫారం6 ద్వారా వచ్చిన దరఖాస్తులను కూడా సమయానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఒకే ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో డిలీషన్లు లేదా ఇంక్లూజన్లకు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లయితే వెంటనే ప్రత్యేకంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎస్ఐఆర్‌లో భాగంగా జారీ చేసిన నోటీసులు సంబంధిత వ్యక్తులకు సక్రమంగా అందేలా ఏఈఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నోటీసుల పంపిణీ, దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ పనుల పురోగతిపై ప్రతిరోజూ ఫాలోఅప్ నిర్వహించాలని తెలిపారు.సూపర్వైజర్లు, బీఎల్ఓలతో అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. బీఎల్ఓలతో పాటు బూత్ లెవల్ ఏజెంట్ల భాగస్వామ్యంతో ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి నోటీసుల పరిశీలన, సంబంధిత పత్రాల స్వీకరణ, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లను అవసరం లేకుండా కార్యాలయాలకు పిలిపించకుండా, సాధ్యమైనంత వరకు వారి ఇళ్ల వద్దనే వివరాలను పరిశీలించి అవసరమైన పత్రాలను స్వీకరించాలని సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి వారం సమావేశాలు నిర్వహించి, ఫారం6, ఫారం 7, ఫారం8 దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండెన్సీ తదితర అంశాలపై తాజా పురోగతి వివరాలను పారదర్శకంగా తెలియజేయాలని సూచించారు.ఫారం6, ఫారం7, ఫారం8 ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిశీలించి పరిష్కరించాలని, ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసులు జారీ చేసిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన పత్రాలను సేకరించి నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు.రానున్న పండుగల సెలవులను దృష్టిలో ఉంచుకుని మిగిలిన పనులను ముందుగానే ప్రణాళిక చేసుకుని వేగవంతం చేయాలని, చివరి నిమిషంలో హడావుడి లేకుండా నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహారావు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ఎన్నికల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నకిలీ చేనేత సర్టిఫికెట్లతో పింఛన్ల దందా?

బీర్పూర్‌లో పింఛన్ల వెరిఫికేషన్‌పై అనుమానాలు..

దళారుల హస్తంపై ఆరోపణలు..

క్షేత్రస్థాయి రీవెరిఫికేషన్‌కు ప్రజల డిమాండ్

బీర్ పూర్ ప్రభాత వార్త.జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో పింఛన్ల దరఖాస్తుల పరిశీలన ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో చేనేత పింఛన్ల అర్హత, ధ్రువపత్రాల జారీపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది దరఖాస్తుదారులు చేనేత ధ్రువపత్రాలు ఎలా పొందారు? వారు వాస్తవంగా చేనేత వృత్తిలో ఉన్నారా? అనే అంశాలపై స్థానికంగా చర్చ జరుగుతోంది.కొంతమంది మధ్యవర్తులు డబ్బులు తీసుకుని చేనేత ధ్రువపత్రాలు ఇప్పించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అలాంటి ధ్రువపత్రాల ఆధారంగా పింఛన్లకు దరఖాస్తు చేసుకున్నారా? ధ్రువపత్రాలు నిబంధనల ప్రకారమే జారీ అయ్యాయా? అనే అంశాలపై అధికారుల స్థాయిలో స్పష్టత రావాల్సి ఉంది.చేనేత ధ్రువపత్రాల జారీపై విచారణకు డిమాండ్!చేనేత ధ్రువపత్రాలు ఎక్కడి నుంచి జారీ అయ్యాయి? ఎవరి పరిశీలన అనంతరం మంజూరయ్యాయి? దరఖాస్తుదారులు వాస్తవంగా చేనేత వృత్తి చేస్తున్నారా? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ధ్రువపత్రాల జారీ ప్రక్రియలో మధ్యవర్తుల ప్రమేయం ఉందా? డబ్బులు చేతులు మారాయా? అనే ఆరోపణలపై కూడా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.అసలైన చేనేత కార్మికులకు అన్యాయం జరగొద్దు! చేనేత పింఛన్ల విషయంలో అర్హత లేని వారు ధ్రువపత్రాలు పొంది ప్రయోజనం పొందితే, వాస్తవంగా చేనేత వృత్తిపై ఆధారపడుతున్న పేద కార్మికులకు అన్యాయం జరుగుతుందని పద్మశాలి వర్గానికి చెందిన పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇతర కులాలకు చెందిన వారు చేనేత ధ్రువపత్రాలు పొందినట్లు ఉంటే, వారు నిజంగా చేనేత వృత్తి చేస్తున్నారా? ధ్రువపత్రాలు నిబంధనల ప్రకారమే జారీ అయ్యాయా? అనే అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విచారణతోనే వాస్తవాలు వెలుగులోకి..చేనేత పింఛన్లకు సంబంధించిన దరఖాస్తుల్లో ధ్రువపత్రాల ప్రామాణికత, దరఖాస్తుదారుల వాస్తవ వృత్తి, అర్హతలు, ధ్రువపత్రాల జారీ ప్రక్రియపై సమగ్రంగా విచారణ చేపడితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అర్హత లేని దరఖాస్తులు ఉంటే వాటిని గుర్తించి, నిజమైన లబ్ధిదారులకు మాత్రమే పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

"పకడ్బందీగా పరిశీలిస్తున్నాం" – ఎంపీడీవో భీమేష్

మండలంలో పింఛన్ల వెరిఫికేషన్ పకడ్బందీగా జరుగుతోందని, అనర్హులకు ఎట్టిపరిస్థితుల్లోనూ పింఛన్లు ఇవ్వమని ఎంపీడీవో భీమేష్ తెలిపారు. ముఖ్యంగా చేనేత పింఛన్లకు సంబంధించి చేనేత సంఘం కార్డు, మగ్గం వర్క్ మరియు సిరిసిల్ల సొసైటీ నిర్ధారించిన అర్హతల ప్రాతిపదికన మాత్రమే ఫైనల్ అప్రూవల్ ఇస్తామని స్పష్టం చేశారు.

కొత్తగట్టు వద్ద ర్యాంపు నిర్మాణం చేపట్టాలి

గ్రామస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి..

అధికారులకు కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం

కరీంనగర్ ,ప్రభాతవార్త : కరీంనగర్: కొత్తగట్టు స్టేజి వద్ద జాతీయ రహదారి నిర్మాణంతో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు రహదారిని సురక్షితంగా దాటేందుకు వీలుగా క్రాసింగ్ వద్ద ర్యాంపు నిర్మాణం చేపట్టాలని సూచించారు.కొత్తగట్టు వద్ద జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తమ గ్రామానికి వెళ్లేందుకు సరైన ర్యాంపు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. అండర్‌పాస్‌ల నుంచి గ్రామస్తులు సాఫీగా రాకపోకలు సాగించేలా ఒక వైపు ఇప్పటికే నిర్మించిన ర్యాంపుతో పాటు మరో వైపు కూడా ర్యాంపు నిర్మించాలని కోరారు.గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన కలెక్టర్ చిత్రా మిశ్రా మంగళవారం రాత్రి తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు షర్మిల, జలకుమారి, జాతీయ రహదారి563 ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్ తదితర అధికారులతో కొత్తగట్టు వద్ద నెలకొన్న పరిస్థితిపై చర్చించారు. కొత్తగట్టు వద్ద ర్యాంపు లేకపోవడంతో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారు చేసిన విజ్ఞప్తి, సమస్యకు పరిష్కార మార్గాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్రాసింగ్ వద్ద ర్యాంపు నిర్మాణానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు.

భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

రైతులు, నిర్వాసితులకు పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుజిల్లాలో కొనసాగుతున్న అన్ని భూసేకరణ ప్రాజెక్టులపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనుల పురోగతి, పరిహారం చెల్లింపులు, భూసేకరణకు సంబంధించిన ఫైళ్ల స్థితిగతులను కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులన్నింటినీ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ కారణంగా భూములు కోల్పోతున్న రైతులు, నిర్వాసితులకు చట్టబద్ధంగా అందాల్సిన పరిహారాన్ని త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పరిహారం చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన ఫైళ్లను రోజువారీగా పరిశీలిస్తూ, పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో వాటిని పరిష్కరించాలని తెలిపారు. ప్రాజెక్టుల పురోగతికి భూసేకరణ పనులు ఆటంకంగా మారకుండా నిర్దేశిత కాలవ్యవధిలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఆర్డీవోలు, ఇరిగేషన్ ఇంజనీర్లు, తహశీల్దార్లు, ల్యాండ్ అక్విజిషన్ (ఎల్ఏ) యూనిట్ అధికారులు తమ పరిధిలోని భూసేకరణ పనులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు. సకాలంలో అందేలా సమన్వ యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశిం చారు.ఈ సమీక్ష లో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహా రావు, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘ నిధుల గోల్‌మాల్..

18లక్షల 29వేల దుర్వినియోగం.. అధికారుల ఎదుట బాధితులు ఆవేదన..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెబుతూ, ఋణాలు మంజూరు చేసి వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడుతుంటే కొందరు దానిని ఆసరాగా తీసుకుని మహిళా సంఘాల సభ్యుల నిధులను స్వాహా చేస్తున్న వైనం.. అక్షరాల ఇక్కడ అదే జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం బిజిగిరిషరీఫ్, పాపయ్యపల్లి, గ్రామాలలో గల మూడు మహిళా సంఘాలకు సంబంధించిన నిధులు సుమారు 18లక్షల 29వేల రూపాయలు సంఘ సభ్యులకు తెలియకుండా దుర్వినియోగం చేసారని కరీంనగర్ జిల్లా డిఆర్‌డిఏ అధికారులకు ఫిర్యాదు చేయగా,సంబంధిత అధికారులు మండలంలోని వెలుగు కార్యాలయంలో గత మూడు రోజులుగా విచారణ చేపట్టారు. మహిళా సంఘాల ఖాతాలకు సంబంధించిన లావాదేవీలు, రుణాలు తిరిగి చెల్లింపులు పలు అంశాలపై సభ్యులకు పూర్తి సమాచారం లేకుండానే సిఏ రమ్య నిధులు వినియోగించారని పలువురు సభ్యులు ఆరోపించారు. తమ సంతకాలను ఫోర్జరీ చేసి డబ్బులు మొత్తం కాజేసారని అధికారుల ఎదుట మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. తమ సంఘాల ఆర్థిక లావాదేవీలపై అనుమానాలు రావడంతో సంబంధిత రికార్డులను పరిశీలించాలని అధికారులను కోరినట్లు వారు పేర్కొన్నారు. తమకు గత కొద్ది సంవత్సరాలుగా జరిగిన అన్యాయం గురించి జిల్లా కేంద్రంలోని అధికారుల ఎదుట మహిళలు బోరున విలపిస్తూ ఆవేదన వ్యక్తం చేయడంతో సభ్యుల ఫిర్యాదుతో స్పందించిన అధికారులు డిఆర్‌డిఏ, డిపిఎం సుధారణి, శ్రీనిధి ఆర్ఎంలు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బిజిగిరిషరీఫ్, పాపయ్యపల్లి గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులతో అధికారులు మాట్లాడి వారి నుంచి వివరాలు సేకరించారు. తమకు ఎదురైన సమస్యలు, సంఘాల నిధుల విషయంలో నెలకొన్ని అనుమానాలను మహిళలు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడంతో పాటు పూర్తి వివరాలను వెల్లడించారు. రికార్డుల పరిశీలన విచారణలో భాగంగా సంఘాల సమావేశాల రిజిస్టర్లు, బ్యాంకు లావాదేవీలు, రుణాలకు సంబంధించిన వివరాలు, సభ్యుల సంతకాలు పలు అంశాలను అధికారులు పరిశీలించినట్లు తెలిసింది. మహిళాసంఘాల సభ్యులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవమెంత...? నిధులు ఎలా వినియోగించబడ్డాయి..? సభ్యులకు తెలియకుండా లావాదేవీలు జరిగాయా..? అనే అంశాలపై విచారణ కొనసాగుతుంది. పూర్తి నివేదికను తయారుచేసి ఉన్నత అధికారులకు అందజేయనున్నట్లు డిపిఎం తెలిపారు. ఈ విచారణలో ఎపిఎం కొమురయ్య, స్త్రీనిధి ఆర్ఎం రాజేందర్, సిసి పద్మలతో పాటు పలువురు పాల్గొన్నారు. జమ్మికుంట మండలం జరిగిన ఈ నిధుల దుర్వినియోగంపై సర్వత్ర అనేక చర్చోపచర్చలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు మూడు సంఘాలలో జరిగినటువంటి నిధుల దుర్వినియోగం తూట్లు పొడుస్తున్నాయని మహిళా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాలలో ఉన్న సంఘాలలో ఇంతకాలంలో జరిగిన ఆర్థిక లావాదేవీలపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని వేలాది మంది మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

రైతులు, నిర్వాసితులకు పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ బి. సత్యప్రసాద్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుజిల్లాలో కొనసాగుతున్న అన్ని భూసేకరణ ప్రాజెక్టులపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనుల పురోగతి, పరిహారం చెల్లింపులు, భూసేకరణకు సంబంధించిన ఫైళ్ల స్థితిగతులను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులన్నింటినీ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ కారణంగా భూములు కోల్పోతున్న రైతులు, నిర్వాసితులకు చట్టబద్ధంగా అందాల్సిన పరిహారాన్ని త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పరిహారం చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన ఫైళ్లను రోజువారీగా పరిశీలిస్తూ, పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో వాటిని పరిష్కరించాలని తెలిపారు. ప్రాజెక్టుల పురోగతికి భూసేకరణ పనులు ఆటంకంగా మారకుండా నిర్దేశిత కాలవ్యవధిలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఆర్డీవోలు, ఇరిగేషన్ ఇంజనీర్లు, తహశీల్దార్లు, ల్యాండ్ అక్విజిషన్ (ఎల్ఏ) యూనిట్ అధికారులు తమ పరిధిలోని భూసేకరణ పనులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు. పెండింగ్ ఫైళ్లను ప్రత్యేకంగా గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడంతో పాటు, రైతులు, నిర్వాసితులకు రావాల్సిన పరిహారం సకాలంలో అందేలా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష లో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహా రావు, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

బొంతు రామ్మోహన్

ఆర్టీసీ ఎన్నికలు ఇంచార్జ్

ఆర్టీసీని బ్రతికించడానికి టీఎంయూ టి డబ్ల్యూ యు తో మా పొత్తు

ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడే పార్టీలతోనే మా పొత్తు ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల హక్కులను హరించింది మొగుళ్ళ రాజిరెడ్డి, టి డబ్ల్యూ యు రాష్ట్ర అధ్యక్షులు ఆర్టీసీ కార్మికుల శ్రేయస్ కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉంది ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేయడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని ఆర్టీసీ ఎన్నికల ఇన్చార్జ్, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. ఈనెల తొమ్మిదో జరిగే ఆర్టీసీ సందర్భంగా మంగళవారం హనుమకొండ అంబేద్కర్ భవన్లో జరిగిన భారీ బహిరంగ సభలో బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికుల హక్కును హరించడమే కాకుండా 2019 లో ఆర్టీసీ సమ్మె 55 రోజులు జరిగితే సుమారు 35 మంది చనిపోయారని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం చెల్లించకుండా క్షమించకుండా కార్మికులను నానయాతన పెట్టిందని, కెసిఆర్ నిరంకుశ పాలనకు నిదర్శనగా 35 మంది చనిపోయారని బొంతు రామ్మోహన్ అన్నారు. కానీ మొన్న జరిగిన 3 రోజుల సమ్మెలో నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ చనిపోతే వెంటనే ప్రభుత్వం స్పందించి చర్చలు మొదలుపెట్టి సమస్య పరిష్కరించిందని, శంకర్ గౌడ్ లాగా మరొకరు చనిపోవద్దు అనే దృష్టితోనే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి కార్మిక సంఘాలను పిలిచి చర్చించిందని, వారు పెట్టిన 32 డిమాండ్లలో 29 డిమాండ్లు పరిష్కరించిందని అన్నారు. కాబట్టి ఈ నెల 9న జరిగే ఎన్నికల్లో రాష్ట్ర గుర్తింపు బాణం గుర్తుకు ఓటు వేయాలని అలాగే ఖమ్మం, నల్గొండ రీజన్లలో రాష్ట్ర గుర్తింపుకు బాణం గుర్తుకు ఓటు వేయాలని, రీజన్ గుర్తింపుకు స్టార్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఆర్టీసీని బతికించడానికి మేము టీఎంయూ, టీ డబ్ల్యూ యు తో పొత్తు పెట్టుకున్నాముఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావుఆర్టీసీని బ్రతికించడానికి మేము నిజాయితీగా టీఎంయూ టీ డబ్ల్యూ పొత్తు పెట్టుకున్నామని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు అన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ 2017, 2021 పి ఆర్ సి లు అమలు చేసిందని, 2025 పిఆర్సి చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని చర్చలలో భాగంగా తెలియజేసినందున కార్మిక శ్రేయస్సు దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అశ్వద్ధామ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ మజ్దూర్ యూనియన్, మొగుళ్ళ రాజిరెడ్డి నాయకత్వంలోని తెలంగాణ వర్కర్స్ యూనియన్ లతో మేము పొత్తు పెట్టుకున్నామని అన్నారు. కార్మికుల శ్రేయస్ కోసమే మేము పొత్తి పెట్టుకున్నామని అంతేకానీ కొంతమంది మాపై బురద జల్లుతున్నారని, అశ్వద్ధామ రెడ్డి, వి ఎస్ రావు ఏకమయ్యారని, వారు ప్రభుత్వం లాలూచీ పడుతున్నారని లేనిపోని వదంతులు పుట్టిస్తున్నారని అన్నారు. మరికొన్ని చోట్ల కమ్యూనిస్టులు ఐక్యమవ్వాలి కానీ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న టీ డబ్ల్యూ యూత్ ఎలా పెట్టుకున్నారు అని అంటున్నారని, వాస్తవంగా కార్మికుల శ్రేయస్సుకోసం నిజాయితీకి కట్టుబడి ఉన్న సంఘాలతోనే మేం పొత్తు పెట్టు పెట్టుకున్నామని అన్నారు. ప్రధాన అంశం ఏమనగా కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీనీ ప్రభుత్వంలో విలీనం చేయడానికి సిద్ధంగా ఉందని, ఆ విలీనం కూడా ఆంధ్ర తరహాలో కాకుండా తెలంగాణ తరహాలో విలీనానికి కట్టుబడి ఉన్నామని అనడంతో మేము మద్దతిస్తున్నామని అన్నారు. టీఎంయూ టీ డబ్ల్యూ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఐక్య కూటమి సంపూర్ణ విలీనాని కట్టుబడి ఉందని అన్నారు. ఉద్యోగ భద్రతకు మేము కట్టుబడి ఉన్నామని అంటున్న ఎంప్లాయిస్ యూనియన్ ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో 13 సార్లు గెలిచిందని, గెలిచిన ప్రతిసారి రెండేళ్లు అధికారంలో ఉంటుందని, 26 సంవత్సరాలు గుర్తింపు సంఘంగా అధికారంలో ఉండి, ఉద్యోగ భద్రత కల్పించలేకపోయిందని, నేడు కొత్తగా ఉద్యోగ భద్రత కల్పిస్తామంటే నమ్మేవారు ఎవరు ఇక్కడ లేరని అన్నారు. 13 సార్లు గెలిచిన ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగ భద్రత ఎందుకు కల్పించలేకపోయింది అని ఆయన విమర్శించారు. కాబట్టి ఈ నెల 9 జరిగే ఆర్టీసీ ఎన్నికల్లో రాష్ట్ర గుర్తింపుకు బాణం గుర్తుపై ఓటు వేయాలని ఖమ్మం నల్గొండ రీజియన్లలో రాష్ట్ర గుర్తింపు బాణం గుర్తుకు వేసి రీజియన్ గుర్తింపు స్టార్ గుర్తుపై ఓటు వేయాలని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించిందిటి డబ్ల్యూ యు రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డిటిఆర్ఎస్ ప్రభుత్వం గత 10 ఏళ్లుగా కార్మికుల హక్కులను హరించిందని అన్నారు 2019 లో జరిగిన 55 రోజుల సమ్మె కాలంలో కార్మిక సమస్యలు పరిశించకపోగా వారిపై ఉక్కు పాదం మోపి యూనియన్ లను రద్దు చేసి వారి హక్కులను హరించిందని తెలంగాణ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి అన్నారు. బి ఆర్ ఎస్ నిరంకుశ పాలనకు 35 మంది చనిపోయారని అన్నారు. మొన్న జరిగిన 3 రోజుల సమ్మె కాలంలో నర్సంపేట డిపో నుండి శంకర్ గౌడ్ అనే డ్రైవర్ ఆత్మహత్య చేసుకోవడంతో వెంటనే ప్రభుత్వం స్పందించి చర్చలు మొదలుపెట్టిందని అన్నారు. యూనియన్లు పెట్టిన 32 డిమాండ్లో 29 డిమాండ్లు వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింప చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎన్నికల్లో టీఎంయూ బలపరుస్తున్న టి డబ్ల్యూ యు, ఎస్ డబ్ల్యూ ఎఫ్ లకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్నందున అత్యధిక ఓట్ల మెజార్టీతో రాష్ట్ర గుర్తింపుకు బాణం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అలాగే ఖమ్మం, నల్గొండ రీజియన్లలో రాష్ట్ర గుర్తింపుకు బాణం గుర్తుకు వేసి, రీజియన్ గుర్తింపుకు స్టార్ గుర్తుకు ఓట్లు వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మిక శ్రేయస్ కోసం కట్టుబడి ఉందని, ఆర్టీసీ కరుణ సమస్యల పరిష్కారం కోసం వారి ప్రధాన డిమాండ్లైన విలీనం మరియు మంచి పేస్కేల్ మరియు ఉద్యోగ భద్రత అంశాలపై పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని, కాబట్టి ఈ నెల 9న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తెలంగాణ వర్కర్స్ యూనియన్ బాణం గుర్తుపై ఓట్లు వేయాలని అలాగే ఖమ్మం, నల్గొండ రీజన్లో రాష్ట్ర గుర్తింపుకు బాణం గుర్తుపై రీజియన్ గుర్తింపుకు స్టార్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు కూడా చైర్మన్ గుండు సుధారాణి సిఐటియు రాష్ట్ర నాయకులు రాగుల రమేష్ వరంగల్ 1 డిపో గౌరవ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ నిన్న, టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి ఈ ఎస్ బాబు రాష్ట్ర కమిటీ సభ్యులు రవీందర్ అశోక్ రెడ్డి బిఆర్ కుమార్ తోటకూరి వెంకన్న, టిఎన్యు రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కే వై పాషా సిహెచ్ జితేందర్ రెడ్డి, రీజనల్ చీఫ్ అడ్వైజర్ ఎం ఎస్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ వి గోపాల్, ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రామచందర్ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు టి ఎల్లయ్య ఉపేంద్ర చారి లతోపాటు తొమ్మిది డిపోల టీఎంయూ, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు గ్యారేజ్ సెక్రెటరీలు ఆఫీస్ సిబ్బంది లతోపాటు 2000 వేల మంది కార్మికులు పాల్గొన్నారు. బహిరంగ సభకు ముందు రీజియన్ లోన్ని తొమ్మిది డిపోల నుండి వచ్చిన కార్మికులు హనుమకొండ బస్టాండ్ నుండి అంబేద్కర్ భవన్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ చేశారు.



నేరాలు-దారుణాలు



భర్త వేధింపులతో మనస్తాపం..

భార్య మృతి

జూలపల్లి,ప్రభాతవార్త: భర్త వేధింపులు భరించలేక మనస్తాపానికి గురైన ఓ మహిళ గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దాపూర్ గ్రామానికి చెందిన ఆగ మహమ్మద్ ఉస్మియా షాహ (32), మహమ్మద్ హుస్సేన్ మియాను వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతురాలి భర్త మద్యానికి బానిసై, భార్యపై అనుమానం పెంచుకుని తరచూ శారీరక కంగా, మానసికంగా వేధించేవాడని కుటుంబ సభ్యులు ఆరోపిం చారు. అంతేకాకుండా నువ్వు బతికి ఉండడం దండగ.. చచ్చిపో అంటూ పదేపదే వేధించేవాడని తెలిపారు.ఈ క్రమంలో ఈ నెల 4వ తేదీ రాత్రి సుమారు 7 గంటల సమయంలో మద్యం సేవించి ఇంటికి వచ్చిన భర్త ఎప్పటిలాగే ఆమెను వేధించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఉస్మియా షాహ జీవి తంపై విరక్తి చెంది ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగింది.విషయం తెల ఎసుకున్న సమీప బంధువులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 2:32 గంటలకు మృతి చెందింది.మృతురాలి అన్న మహమ్మద్ గఫూర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె భర్త మహమ్మద్ హుస్సేన్ మియాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జూలపల్లి ఎస్సై బి. మల్లేష్ తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో రైస్‌మిల్లులో అగ్నిప్రమాదం..

రూ.20 లక్షల ఆస్తి నష్టం.. .. తప్పిన ప్రాణాపాయం

సుల్తానాబాద్, ప్రభాతవార్త: మండలంలోని కాట్నపల్లి శివారులో ఉన్న సదాలక్ష్మి రైస్‌మిల్లులో మంగళవారం షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.ఈ ఘటనలో డ్రైయర్‌తో పాటు అందులోని ధాన్యం దగ్ధమైంది. సుమారు రూ.20 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు మిల్లు యజమాని పరిపాటి తిరుపతిరెడ్డి తెలిపారు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో హమాలీలు, గుమస్తాలు అప్రమత్తమై యజమానికి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న యజమాని, కార్మికులు బోర్ నీటితో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. మంటలు భారీగా వ్యాపించడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



కోరుట్ల ఆర్టిఏ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు

కోరుట్ల, ప్రభాతవార్త :

.కోరుట్ల పట్టణంలోని రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో కరీంనగర్ రేంజ్ ఏసీబీ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కార్యాలయ రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, చలాన్లు, పెండింగ్ దరఖాస్తులు, కార్యాలయ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పి మహేందర్ రెడ్డి మాట్లాడుతూకార్యాలయ కానిస్టేబుల్ ఎన్.గిరీష్ కుమార్ ఎంవీఐ లేకుండానే డ్రైవింగ్ పరీక్షలు నిర్వహిస్తూ, వాహనాల రిజిస్ట్రేషన్ తనిఖీలు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. అధికారిక పనులు చేయించేందుకు ఏజెంట్ల ద్వారా ప్రజల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నట్లు ఆధారాలున్నాయన్నారు. ప్రజల దరఖాస్తుల విషయంలో ఏజెంట్లు కార్యాలయంలోకి స్వేచ్ఛగా వచ్చి సంబంధిత సిబ్బందితో వ్యవహరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రికార్డులు, రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, సిబ్బంది విధులపై పర్యవేక్షణ లోపించడం, డ్రైవింగ్ పరీక్షలు



నిర్వహించే ప్రదేశం రవాణా శాఖ ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడం, డ్రైవింగ్ ట్రాక్లో సూచిక బోర్డులు లేకపోవడం వంటి లోపాలను ఏసీబీ అధికారులు గుర్తించామని, చర్యలు తప్పవని హెచ్చరించారు. లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు ప్రజలకు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

విద్యుత్ సరఫరా తీరును పరిశీలించిన

నోడల్ అధికారి కె .వెంకట రమ

132 కేవీ పోచంపాడ్ రింగ్ క్లోజ్‌తో విద్యుత్ సరఫరాకు మరింత బలోపేతం

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల 132/11 కేవీ సబ్ స్టేషన్ విద్యుత్ సరఫరా తీరు, పరిస్థితిని టీజీ ఎన్పీడీసీఎల్ నోడల్ అధికారి, సీ ఈ ఐపీసీ, ఆర్ఏసీ కె. వెంకట రమణ పరిశీలించారు. కోరుట్ల పట్టణంలోని 132/11 కేవీ సబ్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 132 కేవీ పోచంపాడ్ రింగ్ క్లోజ్‌తో విద్యుత్ సరఫరాకు బలోపేతం చేసి వినియోగ దారులకు,నిరంతర విద్యుత్ అందించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్‌లోని విద్యుత్ లోడ్లు, పరికరాల పనితీరు, సరఫరా స్థిరత్వం తదితర అంశాలను సమీక్షి ంచారు.132 కేవీ రింగ్ క్లోజ్ కావడం తో కోరుట్ల పరిధిలో విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా మారడం, ప్రత్యామ్నాయ సరఫరా అందుబాటులోకి రానుందన్నారు. పెరుగు తున్న విద్యుత్ డిమాండ్‌కు



అనుగుణంగా సబ్‌స్టేషన్లు, ట్రాన్స్ మిషన్ లైన్లు, విద్యుత్ మోలిక వసతుల పనితీరు నిరంతరం పర్యవేక్షి ంచాలని నోడల్ అధికారి అధికారుల కు సూచించారు. సాంకేతిక లోపాలు తలెత్తిన స్పందించి విద్యుత్ సరఫరా త్వరితగ తిన పునరుద్ధరించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుపరచడంతో పాటు వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించేందుకు చేపడుతు న్న పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డీఈ మధుసూదన్, ఏడీఇ ఆడెపు భూమేశ్వర్, కోరుట్ల ఏ ఇ శ్యామ్

నేడు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం

డిసిసి మైనారిటీ అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం..

కమిటీల నియామక పత్రాలు అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని జిఎస్ గార్డెన్స్ లో బుధవారం ఉదయం 11 గంటలకు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ ఛైర్మెన్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు సాయిబాబా గుడి సమీపంలోని డి 40 నుండి ఊరేగింపు ప్రారంభమవుతుందని, ఈ సమావేశానికి జిల్లా మంత్రి అడ్లురి లక్ష్ మ్ణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్, చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వా డి కృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఇటీవల నియామకమైన ఎంఏ నయీమ్ బాధ్యతల స్వీకరణ తో పాటు ఇటీవల నియామకమైన కమిటీలకు నియామక పత్రాలను కార్యక్రమంలో అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

హత్యాయత్నం కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి అరెస్ట్, రిమాండ్

కోరుట్ల, ప్రభాతవార్త :

గత 2024 సంవత్సరంలో కోరుట్ల పట్టణంలోని గాంధీ రోడ్‌లో జరిగిన హత్యాయత్నం, నేరపూరిత కుట్ర కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ఠాకూర్ వినయ్ సింగ్ ను కోరుట్ల పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి, వైద్య పరీక్షలు నిర్వహించి, రిమాండ్‌కు తరలించినట్లు కోరుట్ల సిఐ లక్ష్మీ ్మనారాయణ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 జూన్ 6న రాత్రి గాంధీ రోడ్‌లో ఫిర్యాదుదారు పొగుల రాజేష్‌పై పాత కక్షల నేపథ్యంలో నిందితులు కలిసి పథకం ప్రకారం దాడి చేసి హత్య చేయడానికి ప్రయత్నించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఈ కేసులో ఇప్పటికే ఏ2 నుండి ఏ 6 వరకు నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, మరికొందరు నిందితులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకున్నారన్నారు. ప్రధాన నిందితుడైన ఏ1 ఠాకూర్ వినయ్ సింగ్ అప్పటి నుండి పరారీలో ఉంటూ పోలీసుల అరెస్టును తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు.కోరుట్ల సిఐ కె.లక్ష్మీ ్మ నారాయణ కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు కోరుట్ల ఎస్సై జీ. శ్యామ్ రాజ్ తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా వ్యవహరించి, కోరుట్ల బస్‌స్టాండ్ వద్ద పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ఠాకూర్ వినయ్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని విచారించగా కేసులో తన పాత్రకు సంబంధించి వివరాలు వెల్లడించాడు. పంచుల సమక్షంలో చట్టప్రకారం కాన్ఫెషన్ పంచనామా నిర్వహించి, నిందితుడి అరెస్ట్‌కు సంబంధించిన చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసి, కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి, న్యాయస్థానం ముందు హాజరుపరిచి, నిందితుడిని 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్



నిమిత్తం కోర్టుకు తరలించారన్నారు. నేరాలకు పాల్పడి చట్టం నుండి తప్పించుకోవడానికి ఎంతకాలం పరారీలో ఉన్నా, చివరకు చట్టం ముందు నిలబడాల్సిందేనని, చట్టం నుండి ఎవరూ తప్పించుకోలేరున్నారు. నేరస్తులు ఎక్కడ దాక్కున్నా, వారిని చట్టపరమైన ఆధారాలతో గుర్తించి న్యాయస్థానం ముందు హాజరుపరచడం పోలీసుల బాధ్యతని, ప్రజలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నామన్నారు. చాలా రోజులుగా పరారీలో ఉన్న ప్రధాన నిందితుడిని చాకచక్యంగా వ్యవహరించి అరెస్ట్ చేసిన కోరుట్ల సీఐ లక్ష్మీ ్మ నారాయణ, ఎస్సై శ్యామ్ రాజ్, కోరుట్ల పోలీస్ సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

కోరుట్ల వార్త



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బద్దం రాజేందర్‌రెడ్డి

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బద్దం రాజేందర్‌రెడ్డిని నియమించారు. తనపై పార్టీ అధిష్ఠానం ఉంచిన బాధ్యతకు సంపూర్ణ న్యాయం చేస్తానని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన పార్టీ అధిష్ఠానానికి, నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ శ్రేణుల సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

గోవిందారంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని గోవిందారం గ్రామ పంచాయతీ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు నీరేటి మల్లేశం ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.1.33 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నీరేటి మల్లేశం అందజేశారు.లబ్ధిదారులు దువ్వాక కొండయ్యకు రూ.31వేల 5వందలు, పుర్రే రాజు నర్సుకు రూ.60వేలు, కొంటా మల్లేశంకు రూ.23వేలు, ఉడతలపెల్లి పద్మకు రూ.18వేల 5వందల చొప్పున చెక్కులు అందించారు.ఈ సందర్భంగా నీరేటి మల్లేశం మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు.కార్యక్రమంలో గోవిందారం సర్పంచ్ ఉమారాణి దేవయ్య, ఉపసర్పంచ్ బింగి స్వామి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తోకల నర్సయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్యాట వెంకటేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లపు శేఖర్, వార్డు సభ్యులు గుమ్మడి మధు, కుంట వెంకటేశ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు తాగునీటి సౌకర్యం ఏర్పాటు



కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :

కోరుట్లలోని జూనియర్ కాలేజ్ హైస్కూల్‌లో ఎం ఏ. రవూఫ్ గారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్వో, యువి వాటర్ ఫిల్టర్‌ను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు గుంటుక మహేశ్, కార్యదర్శి బెజ్జంకి శ్రీనివాస్ రావు, కోశాధికారి పోలాస రవీందర్, పిఆర్సి పొతని ప్రవీణ్, పడాల నారాయణ గౌడ్, ఏలేటి లక్ష్మారెడ్డి, నల్ల గంగాధర్, చెన్న శ్రీనివాస్ కుమార్, దొనే రాజేశ్వర్, కుడెల రాజేంద్ర ప్రసాద్, పాఠశాల హెడ్‌మాస్టర్ ఓంకార్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వసతుల లోటు ఉండొద్దు..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహ ర్ష
విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి
క్రీడా మైదానాలను అభివృద్ధి చేయాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త: విద్యార్థులకు పాఠశాలల్లో ఎలాంటి వసతుల లోటు లేకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, బాలికల హాస్టల్, విద్యుత్ వ్యవస్థ, పాఠశాల పరిసరాలు, క్రీడా మైదానాన్ని పరిశీలించారు. బాలికల హాస్టల్‌లో కొన్ని గదుల తలుపులు సక్రమంగా లేవని, పాఠశాలలో విద్యుత్ వైరింగ్‌కు సంబంధించిన సమస్యలు ఉన్నాయని గుర్తించారు. అవసరమైన మరమ్మతు పనులను వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల గ్రాంట్ ద్వారా అవసరమైన నిధులను అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. .... క్రీడా మైదానాలను అభివృద్ధి చేయాలి... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల క్రీడా మైదానంలో అవసరమైన గ్రౌండ్ లెవెలింగ్ పనులను పూర్తి చేసి, విద్యార్థులు క్రీడలు ఆడేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని ఆదేశించారు. .... పరిశుభ్రతకు ప్రాధాన్యం.... పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు లేకుండా



ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పాఠశాల పరిసరాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాల, బాలికల హాస్టల్‌లో సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ...100 శాతం ఫలితాలపై అభినందన..... గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించడంతోపాటు ఇంటర్మీడియట్‌లో జిల్లా స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించినందుకు తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ గోల్డీ బుల్బీ కౌర్, ఉపాధ్యాయులు, విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలతోపాటు మౌలిక వసతులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ తనిఖీలో ప్రిన్సిపాల్ డాక్టర్ గోల్డీ బుల్బీ కౌర్, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సారంగాపూర్
అభివృద్ధికి వేగం..

సంక్షేమానికి పెద్దపీట!
రూ.23 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ
లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

సారంగాపూర్ ప్రభాత వార్త : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి, వివిధ సంక్షేమ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.సారంగాపూర్‌లో రూ.10 లక్షలతో నిర్మించనున్న జాగృతి మహిళా సమాఖ్య భవనానికి, రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి, రామాలయం వద్ద రూ.3 లక్షలతో నిర్మించనున్న మరుగుదొడ్లకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం సారంగాపూర్, నాయకపు గూడెం గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన డీటీఆర్‌లను ప్రారంభించారు. అనంతరం జగిత్యాల శాశనసభ్యులు సంజయ్ కుమార్ రోళ్లవాగు ప్రాజెక్టుకు రూ.40 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రాజెక్టు పనులకు అవసరమైన అటవీ అనుమతుల కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. బీర్పూర్ ఘాట్ రోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరయ్యాయని, అటవీ అనుమతులు రావాల్సి ఉందన్నారు.రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి అని అన్నారు జిల్లాలో అత్యధిక వర్షపాతం సారంగాపూర్ మండలంలో నమోదైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు ఎవరూ అతీతులు కారని, రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆరుతడి పంటల సాగువైపు మొగ్గు చూపాలని సూచించారు. నీటి వనరుల్లో నీటి నిల్వలు తగ్గడంతో విద్యుత్ ఉత్పత్తిపై కూడా ప్రభావం పడుతోందన్నారు. జగిత్యాలలో మెడికల్ కాలేజీతో పాటు అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను అటానమస్‌గా మార్చి నూతన విద్యా కోర్సులను ప్రవేశపెట్టామని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. ఏటీసీ కేంద్రం ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. సారంగాపూర్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో 13 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ.13 లక్షలు, 28 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.10.70 లక్షలు కలిపి మొత్తం రూ.23.70 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను సర్పంచులు, కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్నామని తెలిపారు.రైతులకు రైతుభరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో గత 12 ఏళ్లుగా అత్యధికంగా సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు అరుణ శేఖర్, పుష్ప నాథ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సొల్లు సురేందర్, పీఏసీఎస్ చైర్మన్లు మల్లారెడ్డి, నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ బాపిరాజు, ఎంపీడీవో సలీం, డిప్యూటీ తహసీల్దార్ సుమతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కోల జమున శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి ప్రోత్సాహం

ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం ద్వారా రూ.50 వేల చొప్పున చెక్కులు అందజేత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల అర్బన్ మండలంలోని మోతే, దరూర్ గ్రామాలకు చెందిన ముస్లిం మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం 2025-26 కార్యక్రమంలో భాగంగా స్వయం ఉపాధి కల్పన నిమిత్తం మంజూరైన చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా మోతే గ్రామానికి చెందిన షేక్ బీబీ, భర్త షేక్ బికారీ బాషాకు కిరాణా షాపు ఏర్పాటు చేసుకునేందుకు, దరూర్ గ్రామానికి చెందిన షబానా, భర్త షేక్ అహ్మద్కు టైలరింగ్ బోటిక్ ఏర్పాటు చేసుకునేందుకు ఒక్కొక్కరికి రూ.50,000 చొప్పున చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.మైనారిటీ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. సంపన్న దేశాలలో సైతం ప్రభుత్వం అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేదు అని,స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలీ అని ప్రభుత్వ సహకారం ఉంటుందని అన్నారు.



మహిళా సాధికారికత,ఆర్థిక అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యం లో ఆర్ ఎస్ ఇ సి ఐ ద్వారా మహిళలకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వాసవి,పాక్స్ చైర్మన్ దామోదర్ రావు,సర్పంచ్ మహేష్, నాయకులు ములసపు మహేష్, మతులాపురం శేఖర్, సంజీవ్, రఘు, సంబంధిత అధికారులు, నాయకులు, మైనారిటీ మహిళలు పాల్గొన్నారు.

జన నీరాజనం..
అభిమానుల కోలాహలం..

తుంగూరులో పండుగలా సర్పంచ్ ఆర్షకోట రాజగోపాల్ రావు జన్మదిన వేడుకలు!

బీర్ పూర్ ప్రభాత వార్త. తుంగూరు గ్రామ సర్పంచ్, బీర్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్రీ ఆర్షకోట రాజగోపాల్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం తుంగూరు గ్రామంలో ఘనంగా జరిగాయి. గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ యువత, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామ పాలకవర్గ సభ్యులు, యువకుల ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలల్లో విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అలాగే గ్రామంలోని అంబేద్కర్ కాలనీ వాసులు సర్పంచ్ ఆర్షకోట రాజగోపాల్ రావును ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో సందడి నెలకొంది.సాయంత్రం స్థానిక గ్రామ యువత మరియు మండల సర్పంచుల ఆధ్వర్యంలో ప్రత్యేక జన్మదిన వేడుకలు నిర్వహించారు. యువకులు, అభిమానుల సమక్షంలో సర్పంచ్ రాజగోపాల్ రావు కేక్ కట్ చేసి అందరితో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం యువత, అభిమానులు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ.. గ్రామ సమస్యల పరిష్కారం, ప్రజలకు అందుబాటులో ఉండటం, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయడం వంటి అంశాల్లో సర్పంచ్ రాజగోపాల్ రావు చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు. జన్మదిన వేడుకలకు పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత హాజరు కావడం ఆయనపై ఉన్న అభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు.తుంగూరు గ్రామ అభివృద్ధి మరింత ముందుకు సాగాలని, సర్పంచ్ ఆర్షకోట రాజగోపాల్ రావు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని గ్రామ ప్రజలు, యువత ఆకాంక్షించారు.





అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ధ్యేయం

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త

అభివృద్ధి, ప్రజా సంక్షేమం తన ధ్యేయమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మండలంలోని రాజేశ్వరరావుపేటలో రూ.26 లక్షల కల్వర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన, పెద్దాపూర్ గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మంగళవారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పనులు విసృతం గా చేపట్టడం జరిగిందని,నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరుకు తన శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో



ఎంపిడివో మహేందర్ రెడ్డి,ఏపిఎం అశోక్, సర్పంచ్ లు కాట లక్షి శ్రీధర్,ఏపూరి సుమలత జీవన్ రెడ్డి,ఉప సర్పంచ్ లు ఏపూరి రచన రాజు,పిల్లి చిన్న మల్లేషం, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,నాయకులు రవి, శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



యువత ఉచిత నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

టాటా స్ట్రైవ్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావుపేట శివారు ప్రాంతంలో ఉన్న టాటా స్ట్రైవ్ శిక్షణ కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం సందర్శించారు. కేంద్రంలో యువతకు అందిస్తున్న వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ఉద్యోగ అవకాశాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు నైపుణ్యాలు కూడా ఎంతో అవసరమన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని యువతీ యువకులు టాటా స్ట్రైవ్ అందిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని మంచి ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు.బ్యాంకింగ్, ఫైనాన్స్, సోలార్ తదితర రంగాల్లో శిక్షణ పొందేందుకు అర్హత ఉన్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాల



కల్పనకు సంస్థ అందిస్తున్న హామీ యువతకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత నైపుణ్యాలను పెంపొందించుకుని భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

కాగ్నిజెంట్‌లో జ్ఞానోదయ విద్యార్థినికి ఉద్యోగం



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని ఐతే సహశ్రీ ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ కాగ్నిజెంట్‌లో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం కళాశాల కరస్పాండెంట్ ఇల్లేందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సహశ్రీని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కమ్యూనికేషన్, టెక్నికల్, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలపై కళాశాలలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. సహశ్రీ సాధించిన ఉద్యోగం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట కుమార్, అధ్యాపకులు రవి, గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

భర్తను హత్య చేసిన భార్య..

గట్టుదుద్దేనపల్లిలో దారుణం.

. మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని గట్టు దుద్దెనపల్లి గ్రామంలో టప్ప రమేష్ (42) అని ఆటో డ్రైవర్ ను భార్య సుమలత హత్య చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో లొంగిపోయింది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గట్టుదుద్దన పల్లి గ్రామం చెందిన టప్ప రమేష్ ఆటో డ్రైవర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మృతుడు రమేష్ నిత్యం మద్యం సేవించి భార్య, కుటుంబ సభ్యులతో గొడవపడుతూ వేధింపులకు పాల్పడడంతో సహనం కోల్పోయిన భార్య ఇంట్లో ఉన్న ఇటుకతో తలపై చితక బాధడంతో సోమవారం అర్ధరాత్రి వేళలో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతి చెందిన రమేష్ ను కుమారుడు సైతం కర్రతో తండ్రిపై దాడి చేసినట్లు తెలిపారు. భర్తను భార్య హత్య చేసి కుమారుడితో కలిసి మానకొండూరు పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు తెలిపారు. తన భర్త మద్యానికి బానిసై వేధింపులు తాళలేక హత్య చేసినట్లు తెలిపారు.



మానకొండూరు సిఐ శ్రీలత, ఎస్సై తిరుపతి అర్ధరాత్రి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఉన్నారు.

సేవా జ్యోతి కలశ యాత్రను విజయవంతం చేయాలి-

బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో చేపట్టనున్న 'సేవా జ్యోతి కలశ యాత్ర'ను విజయవంతం చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్ మంగళవారం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్షి ,బొడ్ల ఆనంద్, ధర్మపురి వేణుగోపాల్,కోయల్ కార్ లింగేశ్వర్,రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సేవ సంకల్ప అభియాన్ సందర్భంగా 27వ వార్డులో అంగన్వాడి టీచర్లకు ఘన సన్మానం

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

భారత ప్రధాని నరేంద్ర మోడీ 25 సంవత్సరాల సుపరిపాలన దినోత్సవం సెప్టెంబర్ 17వ తేదీ వారి జన్మదినం సందర్భంగా సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని 27వ వార్డు కృష్ణ కాలనీ అంగన్వాడి పాఠశాలలో అంగన్వాడి టీచర్ ఆయమ్మ ఆశ వర్కర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 27వ వార్డ్ కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక స్త్రీ గర్భిణిగా పేరు నమోదు చేసుకున్నప్పటి నుండి వారి పిల్లలు అంగన్వాడి స్కూల్ కి వెళ్లే వరకు బాధ్యత తీసుకుంటున్న ఆశ వర్కర్లు చంటి పిల్లలకు సేవ చేస్తున్న అంగన్వాడి టీచర్ల సేవలను గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం వారికి గౌరవమైన పారితోషకంతో పాటు సమాజంలో గౌరవించిన నాయకుడు నరేంద్ర మోడీ అని ఆ నాయకుడు జన్మదినం సందర్భంగా అంగన్వాడి టీచర్ వినయ శ్రీ ఆయా లలిత ఆశ వర్కర్లు స్వప్న సరితలను సన్మానించడం గొప్ప అవకాశమని వారు కొనియాడారు. దీంతోపాటుగా అంగన్వాడి స్కూల్లో పిల్లలకు పౌష్టికాహారం పాలు కోడిగుడ్లు బాలింతలకు మధ్యాహ్నం ఒక పూట భోజనం కోడిగుడ్లు పాలు ఇస్తున్న నాయకులు నరేంద్ర మోడీ అని వీటిని గర్భిణీ స్త్రీలు తీసుకొని ఈ భారతదేశానికి ఆరోగ్యవంతమైన పౌరులను అందించాలని తల్లులను కోరారు. గతంలో



నరేంద్ర మోడీ ప్రభుత్వం రాకముందు అనేక శిశు మరణాలు పౌష్టికారలోహంతో జరిగేవని నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత తల్లులకు పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం వల్ల దేశంలో శిశు మరణాలు తగ్గాయని రాబోయే రోజులలో కూడా పౌష్టికాహారం పిల్లలు తల్లులు తీసుకొని మంచి సమాజాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణీ స్త్రీలకు,తల్లులకి, పిల్లలకి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి గణేష్ ప్రశాంత్ పట్టణ ఉపాధ్యక్షులు కేశ స్వరూప ఆడవాల శ్రీధర్ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు గంగాభవాని వార్డు అధ్యక్షులు బద్రి ముకుంద సుధాకర్ సీనియర్ నాయకులు అప్పం మధు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన సేవలను అందించాలి

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :

అత్యవసర పరిస్థితులలో ఉన్నవారికి రక్తదాన సేవలను అందించడంలో సేవా సంస్థలను ముందుంచాలని అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ మాజీ డైరెక్టర్ డా.ఎలగందుల శ్రీనివాస్, మాజీ జిల్లా గవర్నర్ కొంజర్ల మహేశ్ అన్నారు. జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన ఇంజనీర్ కోల అన్నారెడ్డిని వాసుదేవ హాస్పిటల్‌లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సాగర్ రెడ్డి, శ్రవణ్, మహేంద్ర రెడ్డి, పుల్లాల శ్యామ్, ఈద కుమారస్వామి, గాలిపల్లి నాగేశ్వర్, చర్మల వెంకటేశ్వర్లు, సుధవల్లి ప్రసాద్, పండగ నాగరాజు, అల్లాడి ఆనంద్ కుమార్, వెంకన్న, డా. జీ. అశోక్, డా. రామకృష్ణ, డా. కిరణ్, డా.శశికంటే, డా. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



పోషక ఆహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి

మండల ప్రత్యేక అధికారి సంపత్

.రుద్రంగి ప్రభాత వార్త:

ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పోషక ఆహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగాఉండాలని మండల ప్రత్యేక అధికారి సంపత్ అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రుద్రంగి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని అంగన్వాడీకేంద్రంలో తల్లులకు, గర్భవతులకు ఐసీడీఎస్ సూపర్వైజర్ మమతతో కలిసి మండల ప్రత్యేక అధికారి సంపత్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.. పోషక ఆహారం యొక్క ప్రాముఖ్యత, గర్భిణీ మహిళల రక్తహీనత, పెరుగుదల, తల్లులు, పిల్లలలోని పోషక ఆహారంపై అవగాహాపెంచుకోవాలన్నారు. తక్కువ బరువు ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మహిళలు, చిన్నారుల్లో పోషణ, రక్తహీనతను నివారించే దిశగా శిశుసంక్షేమ శాఖ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నటరాజ్, ఐకేపీ ఎంపిఎం రజిత, అంగన్వాడీ ఉపాధ్యాయులతో పాటు గర్భవతులు, పిల్లతల్లులు, మహిళలు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం ప్రత్యేక అధికారి రామకృష్ణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని కందికట్కూర్,జంగం రెడ్డిపల్లి గ్రామాల అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ప్రత్యేక అధికారి రామకృష్ణ అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గర్భిణీలు,బాలింతలు,మహిళలు,చిన్నారులకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.గర్భధారణ నుంచి చిన్నారి రెండు సంవత్సరాల వయస్సు వరకు ఉన్న తొలి వెయ్యి రోజులు ఎంతో కీలకమైనవని సూపర్వైజర్ తెలిపారు.ఈ కాలంలో తల్లి,బిడ్డలకు అవసరమైన పోషకాహారం అందించడం ద్వారా పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు బాటలు వేయవచ్చని వివరించారు.అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు,గర్భిణీలు,బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పిల్లలకు సమతుల్య ఆహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం,ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.మహిళలు,గర్భిణీలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా అంగన్వాడీ సిబ్బంది సూచనలు పాటించాలని తెలిపారు.పోషకాహారంపై కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో శశికళ,గ్రామ సర్పంచ్ పండుగ సునీత,సూపర్ వైజర్లు చంద్రకళ,వీణ,అంగన్వాడీ టీచర్లు,గర్భిణీలు,బాలింతలు,మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సిబ్బందికి ఘన సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా పెద్దలింగాపూర్,వెల్జీపూర్,రామోజీపేట అంగన్వాడీ కేంద్రాల టీచర్లు,ఆయాలను బీజేపీ శ్రేణులు మంగళవారం ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ..అంగన్వాడీ సిబ్బంది చిన్నారులు,గర్భిణులు,బాలింతలకు అందిస్తున్న సేవలు విలువైనవని అన్నారు.ప్రధాని నరేంద్రమోదీ 25 సంవత్సరాల సేవలను పురస్కరించుకుని అంగన్వాడీ సిబ్బందిని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మారవేణి దివ్యరాజు,జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్,మండల నాయకులు నవీన్,అమ్ముల అశోక్, హరికృష్ణ,దండవేణి రజనీకాంత్,అల్వాల భారతి,గాదె మధు,కీర్తి రాజు,మహిళలు,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని అనంతగిరి,గాలిపెల్లి,తాళ్లపల్లి,పత్తికుంటపల్లె గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్యపడవద్దని,అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఆయా గ్రామాల్లో వృద్ధులు,మహిళలను ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే తన ప్రయాణమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కాన్షీరాం వర్ధంతి సభకు సన్నాహక సమావేశం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మాన్యశ్రీ కాన్షీరాం 20వ వర్ధంతి సందర్భంగా వరంగల్‌లో నిర్వహించనున్నసభలో వరంగల్-బహుజన రాజ్యాధికార సమర భేరి" కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఇల్లంతకుంట మండల కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు.అనంతరం సభ విజయవంతానికి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ కాన్షీరాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి బహుజనులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కొంపల్లి పర్శరాములు,జిల్లా కార్యదర్శి ఏనుగుల లింగన్న,గజ్జెల శశికుమార్,నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నిషాని సురేష్,గజ్జెల శివాజీ,బంటు మహేష్,పసుల శ్రావణ్,రామంచ పవన్,నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులపై పీఎం ఫొటో ఎందుకు లేదు.

. అధికారులను నిలదీసిన బీజేపీ నేతలు..

తంగళ్లపల్లి,ప్రభాతవార్త.



.పేదలకు అందుతున్న రేషన్ లో కేంద్ర ప్రభుత్వ నిధులు లేవా? స్మార్ట్ రేషన్ కార్డుల పై ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టలేదని బీజేపీ నేతలు ప్రశ్నించారు. తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా సారంపల్లి ఉప సర్పంచ్ సిరిసిల్ల వంశీ, బీజేపీ నేతలు కోల అంజి, సాయి అధికారులను నిలదీశారు.కేంద్ర ప్రభుత్వం పేదల కోసం నిధులు కేటాయిస్తున్నప్పుడు కార్డులపై ప్రధాని ఫొటో ఎందుకు ఉండదని,నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నిధులు ఇస్తుంటే ఆ పథకాల్లో కేంద్రం వాటాను ఎందుకు ప్రస్తావించడం లేదని ప్రశ్నించారు.కేంద్రం నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం పేరే ఎందుకని,పేదల సంక్షేమ పథకాల్లో కేంద్రం చేస్తున్న ఆర్థిక సహకారాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు డిమాండ్ చేశారు.

యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడిని కలిసిన ఇల్లంతకుంట మండల నూతన యాదవ సంఘం కార్యవర్గం

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

ఇల్లంతకుంట మండల నూతన యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడిని భాస్కర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.నూతనంగా ఎన్నికైన మండల యాదవ సంఘం అధ్యక్షులు ఓరుపుల రాములు,ఉపాధ్యక్షులు పయ్యావుల బాలరాజు,ప్రధాన కార్యదర్శి బోలవేణి అజయ్,కార్యదర్శి జుర్రు రాజయ్య,క్యాషియర్ మల్యాల రాజశేఖర్,కార్యవర్గ సభ్యుడు తూముల మహేష్ తదితరులు జిల్లా అధ్యక్షుడిని కలిశారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంట మండల యాదవ సంఘం నూతన కార్యవర్గానికి భాస్కర్ శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు.యాదవ సంఘం అభివృద్ధికి,ఐక్యతకు,బలోపేతానికి కృషి చేయాలని నూతన పాలకవర్గానికి భాస్కర్ సూచించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

కరెంట్ లేక ఎండుతున్న పంటపొలాలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం చిప్పలపెల్లి గ్రామములో పొట్టదశలో వున్న వరి పంటలకు సరైన విద్యుత్ అందక పంటలు ఎండిపోతున్నాయనీ గ్రామ రైతులు ట్రాన్స్ఫార్మర్ వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో పొట్టదశలో ఉన్న పంటలు ఎండిపోతున్నాయని గ్రామ రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.ట్రాన్స్ఫార్మర్ లకు సరైన కరెంటు అందక ఫ్యూజ్ వైర్ రోజులో5సార్లు పోవడంతో బోర్ మోటర్లు కాలిపోతున్నాయని వాపోతున్నారు.గత రెండు నెలలనుండి ఇదే సమస్య కొనసాగుతుండటంతో గ్రామరైతులు తీవ్ర కంటతడి పెడుతున్నారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో బోర్లు, వ్యవసాయ మోటార్లను సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నామని అన్నారు. పంటలకు నీటిని అందించేందుకు రైతులు రాత్రింబవళ్లు పొలాల వద్ద పడిగాపులు కాస్తున్న పరిస్థితికనిపిస్తోంది.మొన్నటి వరకు యూరియాతో సమస్యను ఎదుర్కున్న రైతులకు ఇప్పుడు విద్యుత్ సమస్య శాపంగా మారింది.

అవునూర్ లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

ముముస్తాబాద్ ప్రభాతవార్త: బీడీ కార్మికులు తమ సంపాదనను సక్రమంగా వినియోగించుకోవడముతోపాటు పొదుపు,బ్యాంకింగ్ సేవలు,రుణ సదుపాయాలు,సైబర్ క్రైమ్ నేరాల పట్ల అవగాహన కలిగి వుండాలనీ వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ(వి) ఆధ్వర్యంలో మంగళవారం అవునూర్ గ్రామములో బీడీ కార్మికులకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో కరీంనగర్ కో ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ సురేందర్,మచ్చ శ్రవణ్ కుమార్,భైరి పల్లవి,వాసం శ్రీకాంత్,మండల బీడీ కార్మికుల సంఘం అధ్యక్షులు శ్రీను,గ్రామ బీడీ కార్మికులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

ఇందిరా నగర్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలంలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ మేరకు గ్రామ సర్పంచ్ చిట్యాల దేవేంద్ర వెంకన్న,ఉప సర్పంచ్ కంకణాల నాగరాజు లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ, వార్డు సభ్యులు చేలకల పెళ్లి భాను,నరేష్,సంపత్, శిరీష,జిపిఒ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండలంలోని సారంపల్లి,మల్లాపూర్, బస్వాపూర్ గ్రామాల సర్పంచ్ లు గుగ్గిళ్ల లావణ్యనర్సయ్య,లావణ్యరమణరావు, పుర్మాణి రాజశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మునిగెల రాజు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పర్శరాం,కాంగ్రెస్ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ల భరత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల తిరుపతి,గ్రామ అధ్యక్షులు సావనపెల్లి బాబు,గడ్డమీది శ్రీనివాస్, దేవరాజు,బలుసాని శ్రీనివాస్,హనీఫ్,జీపీఒ పర్శరాములు,పాలకవర్గ సభ్యులు,రేషన్ డీలర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యానికి చేయూ తనివ్వండి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని ముస్కానిపేట గ్రామానికి చెందిన మచ్చ బాబు (38) పెద్ద పేగుకు సంబంధించిన తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నారు.వైద్యుల సూచన మేరకు ఆయనకు మూడు దశల్లో ఆపరేషన్లు నిర్వహించాల్సి ఉంది.ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మొదటి దశ ఆపరేషన్ నిర్వహించగా,ఇప్పటికే రూ.5 లక్షలకు పైగా ఖర్చయింది.ఇంకా రెండు దశల్లో ఆపరేషన్లు చేయాల్సి ఉండటంతో మరింత ఆర్థిక సహాయం అవసరమైంది.ప్రస్తుతం చికిత్సకు అవసరమైన డబ్బు అందుబాటులో లేకపోవడంతో బాబు కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో దాతలు,వ్యానవతావాదులు,స్నేహితులు,శ్రేయోభిలాషులు తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి మచ్చ బాబు కుటుంబానికి అండగా నిలవాలని కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నారు.పెద్ద మనసుతో ఆలోచించి చిన్న సాయమందించాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

జగిత్యాల వార్త

మహిళా సంఘాలకు జిల్లా సమాఖ్య ఆదర్శంగా నిలవాలిడి

ఆర్డిఓ రఘువరన్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జిల్లా మహిళ సమాఖ్య జిల్లాలోని అన్ని మహిళా సంఘాలకు ఆదర్శంగా నిలవాలని,గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి యం.రఘువరన్ పిలుపునిచ్చారు.సెర్ప్ ద్వారా అమలు చేసే అన్ని రకాల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి మహిళా సంఘానికి అందేలా చూడాల్సిన బాధ్యత సమాఖ్యపై ఉందన్నారు.స్థానిక జిల్లా డి.ఆర్.డి.ఎ. సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా మహిళ సమాఖ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గత నెలలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా,కొత్త సభ్యులకు స్వాగతం పలుకుతూనే పాత కార్యవర్గ సభ్యులకు ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మండల గ్రామ సమాఖ్యల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల దుస్తుల కుట్టు పని, ఉత్పత్తుల మార్కెటింగ్,నూతన సంఘాల ఏర్పాటు బ్యాంకు లింకేజీ రుణాల అందజేత వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ



క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని అభినందించారు. అనంతరం జిల్లా అదనపు ప్రాజెక్టు సంచాలకులు పి.సునీత మాట్లాడుతూ,సంఘాల స్థాయిలో పుస్తకాల నిర్వహణ,సమావేశాలను సక్రమంగా నిర్వహించడంలో కచ్చితత్వం పాటించాలని సూచించారు.రాష్ట్ర స్థాయిలో త్వరలో నిర్వహించనున్న సారస్ మేళా కార్యక్రమానికి మండల సమాఖ్య ఆఫీస్ బేరర్లు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా డిపియంలు రమేష్,నారాయణ,ఎపియంలు గంగాధర్,హుస్సేన్,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు యన్.ఆమనీ,కార్యదర్శి వి.రజిత,కోశాధికారి యు.రూపకాళలతో పాటు వివిధ మండలాల అధ్యక్షురాళ్లు,కార్యాలయ సిబ్బంది భాగ్య,కిరణ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.





రోడ్డుపై భిక్షాటన చేస్తున్న చిన్నారులను చేరదీసిన పట్టణ సీఐ కరుణాకర్

చదువుకుంటారా.. చదివిస్తా" అంటూ ఆప్యాయంగా పలకరింపు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

చేతుల్లో పుస్తకాలు పట్టుకుని బడికి వెళ్లాల్సిన చిన్నారులు.. భిక్షాపాత్రలు పట్టుకుని రోడ్డుపై నిల్చున్న దృశ్యం జగిత్యాల పట్టణంలో కలచివేసింది. ఎండను సైతం లెక్కచేయకుండా తల్లిదండ్రులతో కలిసి భిక్షాటన చేస్తున్న నాలుగైదేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులను చూసిన జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ చలించిపోయారు. విధులకు వెళ్తున్న సమయంలో తహసీల్ చౌరస్తా వద్ద ఈ దృశ్యం ఆయన దృష్టికి రావడంతో వెంటనే వాహనాన్ని ఆపి చిన్నారుల వద్దకు వెళ్లారు. చిన్నారులను ఆప్యాయంగా చేరదీసిన సీఐ కరుణాకర్ వారితో కొద్దిసేపు మాట్లాడారు. ✓చదువుకుంటారా.. మిమ్మల్ని చదివిస్తా" అంటూ వారిలో భరోసా నింపారు. పోలీసు అధికారి వెంట వస్తామని చిన్నారులు చెప్పడంతో వారిని ఆటోలో ఎక్కించి సురక్షి తంగా తరలించారు. అనంతరం జిల్లా బాలల సంరక్షణ అధికారులకు సమాచారం అందించి, చిన్నారుల సంక్షేమం, విద్య, భద్రతకు సంబంధించిన తదుపరి చర్యలు చేపట్టేలా చర్యలు ప్రారంభించారు.సాధారణంగా విధుల్లో భాగంగా వెళ్లిపోకుండా, చిన్నారుల పరిస్థితిని గమనించి వెంటనే స్పందించిన సీఐ కరుణాకర్ చొరవ అభినందనీయం. పోలీసు విధుల్లో నేర నియంత్రణతో పాటు సమాజంలోని బలహీన వర్గాలు, ముఖ్యంగా చిన్నారుల భద్రత, సంక్షేమంపై కూడా పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి చాటి చెప్పింది.

సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలీ విచారణ వేగవంతం చేయాలి

ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

సైబర్ నేరాలపై అందే ప్రతి ఫిర్యాదుకు తక్షణమే స్పందించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సైబర్ నేరాల దర్యాప్తు, కేసుల పురోగతిపై పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న సైబర్ క్రైమ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నిందితుల గుర్తింపు, అరెస్టులు, బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై ఎస్పీ సమీక్షి ంచారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సైబర్ కేసులను సీఐలు ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని సూచించారు.సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ ఆధారాలు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన నిందితులను గుర్తించేందుకు ఆయా రాష్ట్రాల పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైతే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అక్టోబర్ 2026ను జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసంగా పాటిస్తున్న సందర్భంగా, సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రత్యేక పోస్టర్లను ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. అనే సందేశాన్ని ప్రతి



ఒక్కరూ పాటించాలని సూచించారు. అనుమానాస్పద కాల్, సందేశం, లింక్ లేదా ఆన్‌లైన్ ఆఫర్ వచ్చినప్పుడు తొందరపడి స్పందించకుండా ఆగి, ఆలోచించి, అధికారిక మార్గాల ద్వారా ధృవీకరించిన తర్వాతే చర్య తీసుకోవాలని అన్నారు.సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ క్రైమ్ గోవ్ ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సి.ఐ లు రామ్ నరసింహారెడ్డి, సుధాకర్, కరుణాకర్, సురేష్ బాబు, లక్ష్మీ నారాయణ , సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, సైబర్ క్రైమ్ ఎస్.ఐలు కృష్ణ, దినేష్ మరియు సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

సేవా పఖ్వాడాలో భాగంగా అంగన్ మిలన్

అంగన్వాడీ, ఆశాలకు ఘన సన్మానం

ప్రభాత వార్త కోనరావుపేట

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా పఖ్వాడా' (సేవా పక్షోత్సవాలు)లో భాగంగా కోనరావుపేట మండలంలో 'అంగన్ సేవా మిలన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.బీజేపీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ ఆధ్వర్యంలో కోనరావుపేట, వెంకట్రావుపేట, మల్కాపేట, శివంగలపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మరియు ఆశా వర్కర్లను శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ..సమాజంలో చిట్టచివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను, పోషకాహారాన్ని, ప్రాథమిక వైద్య సేవలను చేరువ చేయడంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తల పాత్రఅనిర్వచనీయమన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించడం మొదలుకొని గ్రామాల్లో ఆరోగ్య చైతన్యం తీసుకురావడం వరకు వీరు పడుతున్న శ్రమ ఎనలేనిదని కొనియాడారు.



ఆరోగ్య భారత్ నిర్మాణంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పోషణ్ అభియాన్', 'మిషన్ ఇంద్రధనుష్' టీకాకార్యక్రమాలు విజయవంతం కావడానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఈ సిబ్బందే ప్రధాన కారణమని పేర్కొన్నారు.ప్రధాని మోదీ జన్మదినాన్నిపురస్కరించుకుని తమ సేవలను గుర్తించి సత్కరించడం పట్ల అంగన్వాడీ, ఆశాకార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ గుర్తింపు తమలో మరింతబాధ్యతను, ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భైరగోని సురేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, తీగల రవీందర్ గౌడ్, వెలుపల మహిపాల్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మనక మల్లవ్వ, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్ ఘనవిజయం

సమీప అభ్యర్థిపై 211 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త

వేములవాడ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ప్రస్తుత అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మరోసారి అధ్యక్షుడిగా భారీ విజయం సాధించారు.మంగళవారం వేములవాడ డివిజన్ ఆటో యూనియన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ ఎన్నికల్లో చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ తన సమీప ప్రత్యర్థిపై 211 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. మొత్తం 1,281 ఓట్లు పోలయ్యాయి.విజయం అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తనను నమ్మి ఓటు వేసిన ప్రతి ఆటో కార్మికుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఓటు వేసిన వారితో పాటు వేయని వారిని కూడా సమానంగా చూసుకుంటూ, డివిజన్ పరిధిలోని ప్రతి ఆటో కార్మికుడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఎన్నికల సమయంలో పలు రకాల హామీలు, ప్రలోభాలు చూపించినప్పటికీ కార్మికులు వాటిని నమ్మకుండా తనకు మద్దతు ఇచ్చారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఆటో కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా యూనియన్ పనిచేస్తుందని స్పష్టం చేశారు.తాను ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు, ఖర్చులకు పాల్పడకుండా కార్మికుల నమ్మకంతోనే విజయం సాధించానని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. రాబోయే రెండేళ్లలో ఆటో కార్మికుల సమస్యలపై ముందుండి పోరాడుతూ.. వారికి ఒక సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.చివరగా ఆటో కార్మికులందరికీ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షి ంచారు.

తల్లినిఇంట్లోంచిగెంటేసినకొడుకు

టాస్క ద్వారా ఆర్డీవోకు ఫిర్యాదు

జగిత్యాలటౌన్,ప్రభాతవార్త



:జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలము లక్ష్మీపూర్ చెందిన బాదే బుచ్చమ్మ (85) అనే అనారోగ్యంతో భాద పడుతున్న వృద్ధ తల్లిని కన్న కొడుకు రాజేందర్ నిరాదరిస్తూ పోషణ వైద్య ఖర్చులు పెట్టక గెంటి వేయగా జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది. కాగా మంగళవారం సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులతో వెళ్లి ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఆ వృద్ధ తల్లి సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో తన గోడు విలేకరులకు వినిపించారు తన కొడుకు తన మరణించిన భర్త హన్మంత్ కట్టిన ఇల్లును, మరో 3 గుంటల భూమిని తన పేరిట బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకొన్నప్పటికీ తనను నిరా దరిస్తూ పోషణ, వైద్య ఖర్చులు పెట్టక ఇంట్లోంచి వెళ్లగొట్టి ఎక్కడైనా చావుపో అంటే తన కూతురు వద్ద ఉంటున్నానని రోధించింది.తన ఇంటిలో తనను ఉంచి, అనారోగ్యం తో ఉన్న ముసలి వయస్సు లో సేవలు చేయడానికి ఒక అడ పని మనిషిని పెట్టించి,కన్న కొడుకు నుంచి వైద్య, పోషణ ఖర్చుల కోసం ప్రతి నెలా రూ. 20 వేలు ఇప్పించాలని సీనియర్ సిటిజెన్స్ సంఘాన్ని ఆశ్రయించి ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా కొడుకు పై కేసు నమోదు చేశారని, ఎస్పీకి సైతం ఫిర్యాదు చేస్తానని ఆ వృద్ధ తల్లి విలేకరుల ముందు ఏడుస్తూ చెప్పింది. ఆ వృద్ధ తల్లి వెంట ఆమె కూతురు,జిల్లా సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతము, కాన్సిలియేషన్ అధికారి పి. హన్మంత్ రెడ్డి, తదితరులున్నారు.

వీసీ ఆత్మపరిశీలన చేసుకోవాలి

శాతవాహన యూనివర్సిటీలో విద్యా ప్రమాణాలు ఎక్క
?విద్యార్థులను అటెండెన్స్ పేరుతో బెదిరించడం సరికాదు
బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లింగంపల్లి మహేశ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

నాణ్యమైన ఉన్నత విద్య అందించాల్సిన శాతవాహన యూనివర్సిటీ ప్రస్తుతం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఆమడ దూరంలో ఉందని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లింగంపల్లి మహేశ్ మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో విమర్శించారు. యూనివర్సిటీలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ అర్హతలు, బోధనా సామర్థ్యాలపై ప్రశ్నలు తలెత్తుతున్న అర్హతలేని అధ్యాపకులతో బోధన కొనసాగుతున్నదనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న విద్యా వ్యవస్థలో ఇలాంటి అంశాలపై యూనివర్సిటీ ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. తమకు ఎదురవుతున్న సమస్యలను ప్రశ్నించే విద్యార్థులను అటెండెన్స్ పేరుతో బెదిరించడం ఏ మాత్రం సమర్థనీయం కాదని తెలిపారు. యూనివర్సిటీ అనేది విద్యార్థుల్లో భయాన్ని నింపే ప్రదేశం కాదని, ప్రశ్నించే స్వేచ్ఛను, ఆలోచించే స్వాతంత్ర్యాన్ని, నాణ్యమైన విద్యను అందించే వేదిక కావాలని అన్నారు. విద్యార్థుల్లో యూనివర్సిటీపై ఆసక్తి తగ్గిపోవడం, కొన్ని కోర్సుల్లో అరకొరగా



మాత్రమే చేరికలు జరుగుతుండటం ఆందోళనకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఎందుకు యూనివర్సిటీపై ఆసక్తి చూపడం లేదో వీసీ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. అధ్యాపకుల అర్హతలు, బోధనా ప్రమాణాలు, అటెండెన్స్ విధానం, విద్యార్థుల ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను విద్యార్థుల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులను బెదిరించి అటెండెన్స్ సాధించడం కాకుండా, నాణ్యమైన బోధన అందించి విద్యార్థులను తరగతి గదులకు ఆకర్షించే వాతావరణాన్ని యూనివర్సిటీ కల్పించాలని కోరారు. విద్యార్థుల హక్కులు, నాణ్యమైన విద్య కోసం బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ నిరంతరం పోరాడుతుందని, అవసరమైతే విద్యార్థుల ఉద్యమ కార్యాచరణ చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

క్రీడలు ఏకాగ్రతను పెంపొందిస్తాయి

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

కొత్తపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త

క్రీడలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ప్రధానంగా ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించడానికి చాలా దోహదపడతాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని ఆల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రకాల క్రీడలలో పాల్గొనడమే కాకుండా విజయమే లక్ష్యంగా దృఢ సంకల్పాన్ని పెంపొందించుకొని ఇతరులకు ఆదర్శంగా ఉండే విధంగా సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రణాళికలను రూపొందించుకొని లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు గత సెప్టెంబర్ 29న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ క్రీడా మైదానంలో నిర్వహించినటువంటి వివిధ ఎస్జీఎఫ్ జోనల్ ఛాంపియన్షిప్స్ లో వివిధ విభాగాల్లో ఎంపికై రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం హర్షించదగ్గ విషయమని రాష్ట్రస్థాయి పోటీలలోను అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని



ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థుల పేర్లను వెల్లడించారు అండర్ 14 బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయి హాకీ ఛాంపియన్షిప్ కు ఎంపికైన వారు డి శివన్ రెడ్డి ,ఏ రితిక్ పటేల్ , వీ. రేవంత్ అండర్ 14 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి హాకీ ఛాంపియన్షిప్కు ఎంపికైన వారుజోయా ఏ.నైకా రెడ్డి వి.లక్ష్మీ ప్రసన్న అండర్ 17 బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయి హాకీ ఛాంపియన్షిప్కు ఎంపికైన వారు సిహెచ్.జయంత్ వివిధ విభాగాల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అత్యధిక సంఖ్యలో వివిధ పోటీలకు విద్యార్థులు ఎంపికైన సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు

అభివృద్ధి పనుల పరిశీలన

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

డివిజన్‌లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ..60 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించి, సంబంధిత కాంట్రాక్టర్లకు, అధికారులకు పలు సూచనలు చేశారు. డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, పనుల్లో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిర్దేశిత కాలపరిమితిలోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిని అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని



సూచించారు. డివిజన్ పరిధిలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన ధ్యేయమని, అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జనవాస ప్రాంతం మధ్యలో ఎగ్జిబిషన్ పెట్టకూడదని కలెక్టర్ కు విజ్ఞప్తి

కరీంనగర్, ప్రభాతవార్త

:నివాస ప్రాంతం మధ్యలో ఎగ్జిబిషన్ నిర్వహించడానికి చేస్తున్న ఏర్పాట్లపై సరైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున ఎగ్జిబిషన్ పెట్టకుండా ఆపగలరని జిల్లా కలెక్టర్ కి కాడె రఘుపతి, దొగ్గలి శ్రీధర్ తాడూరి కృష్ణ అద్దంకి శ్రీకాంత్ తో కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ ఆదర్శనగర్ వావిలాలపల్లి ప్రాంతంలో సంబంధిత నివాస ప్రాంతానికి చెందిన నివాసులు ఆ ప్రాంతాలలోని ప్రజలకు కలగబోయే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని , ఒక ప్రైవేట్ ఏజెన్సీ సంస్థ ఎగ్జిబిషన్ నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నది.. ఈ ఎగ్జిబిషన్ వల్ల పెద్ద సంఖ్యలో ప్రజలు సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుత ప్రదేశం ఇటువంటి భారీ జన సమూహం వాహనాల రాకపోకలకు అనుకూలంగా లేదని , బతుకమ్మ దసరా పండుగలు ఉన్నా కారణంగా స్థానికవాసులు ఆందోళన చెందుతున్నారని ముఖ్యంగా ఎగ్జిబిషన్ ప్రాంగణంలో కార్లు ద్విచక్ర వాహనాలు ఇతర వాహనాలకు తగినంత



పార్కింగ్ సౌకర్యం అందుబాటులో లేదు.. గత కొన్ని రోజుల క్రితం అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులకు మీదికి దూసుకెళ్లిన సంఘటన అందరికీ తెలిసిందే కాబట్టి జనవాస ప్రాంతాలలో ఎగ్జిబిషన్ కు పరిమిషన్ ఇవ్వకూడదని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ , మున్సిపల్ కమిషనర్ లకి సమన్వయంగా కోరుచున్నామని తెలిపారు.

కరీంనగర్ వార్త

పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలి: సీపీ గౌష్ ఆలం



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:పోలీస్ కమీషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను పక్కా ప్రణాళికతో త్వరితగతిన పరిష్కరించాలని కమీషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ) గౌష్ ఆలం అధికారులను ఆదేశించారు. మంగళవారం కమీషనరేట్ కార్యాలయం నుంచి కమీషనరేట్ పరిధిలోని ఏసీపీలు, సీఐలు, ఎస్సైలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ల వారీగా నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, కేసుల డిస్పోజల్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సీపీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు:పాత కేసుల్లో అరెస్టులు: రెండేళ్లకు పైగా పెండింగ్‌లో ఉండి, పరారీలో ఉన్న నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచాలి. కేసు స్వభావాన్ని బట్టి చట్టబద్ధమైన 60 లేదా 90 రోజుల గడువులోగా దర్యాప్తు పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేయాలి. దర్యాప్తులో నిరక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పన్నారు కమీషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం కంటకన్ను ఉంచాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలి.సైబర్ నేరాలు మ్యూల్ ఖాతాలు: సైబర్ మోసాలకు వాడుతున్న మ్యూల్ బ్యాంక్ ఖాతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. ఇప్పటికే గుర్తించిన 29 బ్యాంక్ బ్రాంచుల ఆధారాల ఆధారంగా బాధ్యులపై కేసులు నమోదు చేయాలన్నారు రాబోయే దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, మాధవిలతో పాటు వివిధ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

అక్టోబర్ 17లోగా బాణసంచా దుకాణాల అనుమతులకు దరఖాస్తు చేయాలి: సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:రానున్న దీపావళి పండుగను పురస్కరించుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో తాత్కాలిక బాణసంచా విక్రయ దుకాణాలను ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు అక్టోబర్ 17వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. క్షేత్రస్థాయిలో భద్రతా ప్రమాణాలు, నిబంధనలను పరిశీలించిన తర్వాతే అర్హులైన వారికి లైసెన్సులు జారీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.సమర్పించాల్సిన పత్రాలు:వ్యాపారులు నిర్ణీత దరఖాస్తు ఫారంతో పాటు క్రింది పత్రాల 5 సెట్ల జిరాక్స్ ప్రతులను కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో సాయంత్రంలోగా అందజేయాలి. ఆ తర్వాత వచ్చే దరఖాస్తులను స్వీకరించరు.నిర్ణీత దరఖాస్తు ఫారం !! ఆధార్ కార్డు జిరాక్స్‌పదో తరగతి మార్కుల మెమోప్రభుత్వ చలాన్ (రూ. 600//ఫైర్, రెవెన్యూ/మున్సిపల్ శాఖల నిరభ్యంతర పత్రాలు ముఖ్యమైన భద్రతా నిబంధనలు (ఎక్స్‌ప్లోజివ్స్ రూల్స్, 2008):స్థల ఎంపిక: అధికారులు ఆమోదించిన బహిరంగ మైదానాల్లోనే దుకాణాలు నిర్మించాలి. రెండింటి మధ్య కనీసం 3 మీటర్ల ఖాళీ స్థలం ఉండాలి.అగ్నిమాపక జాగ్రత్తలు: ప్రతి షెడ్డు వద్ద ఫైర్ ఎక్స్‌టింగ్యూషర్లు, ఇసుక, నీటి బకెట్లు తప్పనిసరిగా ఉంచాలి. దుకాణాల వద్ద పొగతాగడం, కొవ్వొత్తులు, లైటర్లు వాడటం లేదా టపాసులు కాల్చడం పూర్తిగా నిషేధం.షెడ్లు !! విద్యుత్ వైరింగ్: మండే స్వభావం లేని సామగ్రితోనే తాత్కాలిక షెడ్లు నిర్మించాలి. వేలాడే విద్యుత్ వైర్లకు అనుమతి లేదు. అత్యవసరంగా విద్యుత్ నిలిపివేసేందుకు మాస్టర్ స్విచ్ అందుబాటులో ఉండాలి.అత్యవసర మార్గాలు: ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లు వచ్చి వెళ్లేలా విశాలమైన మార్గాలు కేటాయించాలి. ప్రవేశ/నిష్క్రమణ ద్వారాల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:నివాస ప్రాంతాల్లో లేదా సాధారణ వాణిజ్య సముదాయాల వద్ద అనుమతి లేకుండా బాణసంచా అమ్మకాలు జరిపితే ఉపేక్షించేది లేదని సీపీ హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు ఎక్స్‌ప్లోజివ్స్ చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు

ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

వొడితల ప్రణవ్ బాబు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

:ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన హుజురాబాద్ ఆర్టీసీ బస్ డిపో ఆవరణలో కార్మికులతో సమావేశమై, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ... గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వానికి, కార్మికులకు మధ్య వారధిలా నిలుస్తూ వారి హక్కుల సాధనకు విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆర్టీసీ విలీనం అంశం సైతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్లలో



చేయలేని పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనతికాలంలోనే చేసి చూపిస్తోందని అన్నారు. ఈ ఎన్నికల్లో కార్మికులంతా తమ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, పలువురు కౌన్సిలర్లు, ఐక్య కూటమి నాయకులు, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నాలాలు, రోడ్లు ఆక్రమిస్తే కఠిన చర్యలు

మున్సిపల్ కమిషనర్ కిషన్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ స్థలాలు, నాలాలు, రోడ్లను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే మున్సిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ హెచ్చరించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... పట్టణంలో కొత్తగా నిర్మాణాలు చేపట్టే వారు నిబంధనలు పాటించాలన్నారు. మురికి కాలువలు, రోడ్లను ఆక్రమించి కట్టడాలు చేయరాదని స్పష్టం చేశారు. అలాగే కొందరు వ్యాపారులు తమ దుకాణాల ముందున్న రోడ్లు, నాలాలపై



సామగ్రిని ఉంచుతూ వ్యాపారాలు చేయడం వల్ల ప్రజలు, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇకపై రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే పురపాలక చట్టం 2019 ప్రకారం జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పట్టణంలో వాణిజ్య వ్యాపారాలు నిర్వహించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రతి ఆర్థిక సంవత్సరానికి మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కమిషనర్ సూచించారు.

ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు భూమి పూజ

చేసిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలోని 14వ వార్డులో వార్డు ప్రజల సౌకర్యార్థం ఐమాక్స్ లైట్ల ఏర్పాటు కోసం మంగళవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలో మా పాలక వర్గం ఏర్పడిన నాటి నుండి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా మా పాలకవర్గం ముందుకు వెళుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మైస శిరీష రవి,మాజీ కౌన్సిలర్ దయ్యాల



శ్రీనివాస్,జక్కే రవీందర్,పొడేటి అనిల్,పంజాల అనీల్,సాంబయ్య ,స్వామి, శ్రీనివాస్ ,చిరంజీవి, రాజు, మొగిలి,రవి తదితరులు పాల్గొన్నారు.

సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా పాతర్లపల్లి లో అంగన్ మిలాన్

. ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న "సేవా సంకల్ప అభియాన్" కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా ఇల్లందుకుంట మండలం పాతర్లపల్లి గ్రామంలో సర్పంచ్, బీజేపీ మండల అధ్యక్షులు భైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో "అంగన్ మిలాన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ సహాయకులు, ఆశా కార్యకర్తలను శాలువాలతో సన్మానించి, వారి సేవలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, ప్రాథమిక విద్య అందించడంతో పాటు గర్భిణీలు, బాలింతల సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్య మరియు అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ "సేవే లక్ష్యం – ప్రజా సంక్షేమమే ధ్యేయం" అనే స్ఫూర్తితో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధానకార్యదర్శి గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, ఇంగ్లె ప్రభాకర్, తడిగోప్పుల రమేష్, తాళ్ల లావణ్య,చింతల ఐలయ్య, నల్ల లింగారెడ్డి, గుడికందుల పావని, తాల్ల పాపిరెడ్డి, ఆసాల సుధాకర్, తుపాకుల సతీష్, ఉప్పు దుర్గయ్య, జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి, ఇంగ్లే రమేష్, జంగం సమ్మయ్య, వడ్లకొండ జలపతి, చల్లూరి కుమార్, ఎలవేణి శ్రీధర్, చిట్ల శ్రీనివాస్, కోడం నవీన్, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు, ఆశా కార్యకర్తలు, మహిళలు,

లక్ష 75వేల ఎల్ఓసి అందేసిన వొడితల ప్రణవ్

.ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం బుజునూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మాచర్ల మొగిలి అనారోగ్య సమస్యలతో ఆరోగ్యం క్షీణించి పోగా హైదరాబాదులోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(నిమ్స్)కు తరలించారు. మొగిలి వైద్య ఖర్చులకోసం చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో దిక్కుతో స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా ఇల్లంతకుంట మండలం కాంగ్రెస్ పార్టీ నేతలు నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లగా హుటా హుటిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం నుండి వైద్య ఖర్చుల నిమిత్తం ఒక లక్ష 75 వేల విలువైన ఎల్ ఓ సి ని ఉడతల ప్రణవ్ అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కష్టంలో ఉన్న ప్రతి కుటుంబానికి మానవతా దృక్పథంతో తన వంతు సహాయాన్ని అందజేస్తూ పేద వారికి కష్ట సమయంలో అండగా నిలుస్తున్నారన్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..దృష్టికి వచ్చిన వెంటనే వారి కష్టం తెలుసుకొని వారికి అండగా నిలుస్తూ కుటుంబానికి పెద్ద దిక్కులాగా



నిలుస్తున్నారన్నారు. కష్ట సమయంలో మమ్మల్ని ఆదుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి, మంత్రులకు, ఇంచార్జి ప్రణవ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



రాష్ట్ర సగర మహిళ సంఘంలో.వీణవంకమండలమహిళలకు చోటు.

వీణవంక, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర సగర సంఘం మహిళా రాష్ట్ర కార్యవర్గంలో వీణవంక మండల వాసులకు మంగళవారం చోటు లభించిందని జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ తెలిపారు.మండలం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బోడిపెల్లి లావణ్య కోటేష్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా, శ్రీరాముల పేట గ్రామానికి చెందిన కుర్మిండ్ల జ్యోతి మల్లయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా నియమించబడ్డారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ వారిని అభినందించారు.ఈ సందర్భంగా ఎన్నికైన లావణ్య , జ్యోథీ లు మాట్లాడుతు సంఘాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.మా నియామకానికి కృషి వేసిన రాష్ట్ర,జిల్లా కమిటీ సగర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శేఖర్ సగర,ప్రధాన కార్యదర్శి గౌరక సత్యం,గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికిషన్ తో పాటు వీణవంక మండల నాయకులు ప్రసాద్, కోటేష్,బోడిపెల్లి విష్ణు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

నిబద్ధతతో వ్యాపారం చేయాలి

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని షాపుల యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకొని తమ వ్యాపారాన్ని నిబద్ధతగా కొనసాగించాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తెలిపారు. మంగళవారం జమ్మికుంట బస్టాండ్ ఎదురుగా గల లక్ష్మీ గృహపతి కిరాణం యజమాని సూదం శివకుమార్ గత కొన్ని సంవత్సరాలుగా ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్నాడని ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిన స్పందించకపోవడంతో సానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ లక్ష్మీ గృహపతి కిరాణం షాపుకు తాళం వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని అనుమతులతో వ్యాపారం చేసుకుంటే మున్సిపల్ సిబ్బంది సహకరిస్తారని నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేస్తే మున్సిపల్ ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపాలిటీకి చెల్లించాల్సిన పన్ను చెల్లించకుండా అనుమతులు తీసుకోకుండా వ్యాపారం చేస్తే ఇలాంటి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కొలువురి కిరణ్ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

లస్మక్కపల్లి చెక్ డ్యామ్ ను పరిశీలించిన

నీటిపారుదల శాఖ అధికారులు.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ లస్మక్కపల్లి చెక్ డ్యామ్ ను మంగళవారం గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ తో కలిసి నీటిపారుదల శాఖ అధికారులు సందర్శించారు. గ్రామ సర్పంచ్ మండల సమీక్షా స్థాయి సమావేశములో చెక్ డ్యామ్ వల్ల జరిగిన నష్టంపై అధికారులను నిలదీయడంతో పాటు కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం ద్వారా అధికారులు పరిశీలనకు వచ్చినట్లు ఆయన వివరించారు.ఈ సందర్భంగా చెక్ డ్యామ్ ను నిర్మాణములో జరిగిన నాణ్యత లోపాలు,వాటి కారణంగా జరిగిన నష్టాలపై అధికారులతో సర్పంచ్ చర్చించారు.ఇదిలా ఉండగా చెక్ డ్యామ్ పనులను ఇకపై ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా,నాణ్యత ప్రమాణాలకనుగుణంగా అధికారులు పూర్తిచేయాలని కోరాడు.దీని ద్వారా రైతులకు ,ప్రజలకు ఇబ్బందికలుగకుండా పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశాడు .

తొలగించిన 13 కోట్ల
ఓట్లను పునరుద్ధరించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం
పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట వామపక్ష పార్టీల నిరసన

పెద్దపల్లి, ప్రభాతవార్త: తొలగించిన 13 కోట్ల ఓట్లను వెంటనే పునరుద్ధరించి, అర్హులైన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ ఐ ఆర్ ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియ పేరుతో గత 10 నెలలుగా ఏకపక్ష నిర్ణయాలతో 13 కోట్ల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్య హక్కులను దెబ్బతీయడమేనన్నారు. ఎస్ ఐ ఆర్‌ను రద్దు చేసి, కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చే శరు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఓటు హక్కు కల్పించారని, ఆ హక్కును హరించే అధికారం ఎన్నికల కమిషనర్‌కు లేదన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను లక్ష్యంగా చేసుకుని ముస్లిం మైనార్టీలు, క్రిస్టియన్ మైనార్టీలు, దళితులు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. తొలగించిన ఓట్లను తిరిగి చేర్చడంతో పాటు కొత్త ఓటర్ల నమోదు చేపట్టి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 3 మంది సభ్యులతో కూడిన ఎన్నికల కమిషన్‌లో 10 నెలల వ్యవధిలో 14 సార్లు 2



మంది సభ్యులు వ్యతిరేకించినా వారి అభిప్రాయాలను పట్టించుకోకుండా ఏకపక్షంగా ఓట్ల తొలగింపునకు నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఓటర్ల సంఖ్య పెంచేలా ప్రజల్లో చైతన్యం కల్పించి కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని కోరారు. తొలగించిన 13 కోట్ల ఓట్లను పునరుద్ధరించకపోతే రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు బిక్షపతి, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే. రాజన్న, మాస్ లైన్ జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న, సీపీఐ రాష్ట్ర నాయకులు గౌతమ్ గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. కనకరాజ్, స్వామి, కౌన్సిల్ సభ్యులు లెనిన్, మానస్, పట్టణ కార్యదర్శి కల్లేపల్లి నవీన్, పద్మ, శంకరన్న, రాధా, నరేష్, రాజేష్, తోకల రమేష్, అశోక్, సిపెల్లి రవీందర్, జి. జ్యోతి, గుమ్మడి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర అవార్డు.. ప్రాంతానికి గర్వకారణం

ఉత్తమ ఉపాధ్యాయుడికి విశ్వభారతి సన్మానం
శ్రీనివాస్‌కు రాష్ట్ర పురస్కారం విద్యాబోధనకు గుర్తింపు

గోదావరిఖని,ప్రభాత వార్త: రామగుండం మండలం పోట్యాల పాఠశాల ఉపాధ్యాయుడు గద్దె శ్రీనివాస్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా విశ్వభారతి విద్యాసంస్థలో మంగళవారం ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్, ప్రధానోపాధ్యాయుడు తిరుపతిగౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయి పురస్కారం అందుకోవడం ఈ ప్రాంతానికి గుర్తింపు తీసుకు వచ్చిన సందర్భమని యాదగిరిగౌడ్ పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇలాంటి పురస్కారాలు మరింత ప్రోత్సాహాన్నిస్తాయని అన్నారు. ఇతర ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల కోసం వినూత్న పద్ధతుల్లో పనిచేసి రాష్ట్రస్థాయి గుర్తింపు పొందేలా కృషి చేయాలని సూచించారు.సెప్టెంబరు 5న సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమంలో గద్దె శ్రీనివాస్ పురస్కారం అందుకున్నారు. విశ్వభారతి కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.





ప్రజారోగ్యానికి ఆశాలే బలం

సేవలకు గుర్తింపు క్షేత్రస్థాయిలో కీలకం

గోదావరిఖని, ప్రభాతవార్త: ఆశా వర్కర్స్ డే సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని బసంత్‌నగర్ పీహెచ్‌సీ పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి సన్మానించారు. సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆశా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు వైద్య సేవలను చేరవేయడంలో ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కీలకంగా పనిచేస్తున్నారని సంధ్యారాణి పేర్కొన్నారు. వైద్యులు, ఏఎన్ఎంలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణులకు ఆరోగ్య సూచనలు అందించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలకు ప్రోత్సహించడం, వివిధ ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి బాధ్యతలను నిర్వహిస్తున్నారని తెలిపారు.కరోనా సమయంలోనూ ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సేవలు అందించారని గుర్తుచేశారు. ప్రజలకు, ప్రభుత్వ వైద్య వ్యవస్థకు మధ్య వారధిగా పనిచేస్తున్న వారి సేవలకు తగిన గుర్తింపు అవసరమన్నారు. రామగుండం నియోజకవర్గంలోని బసంత్‌నగర్, పట్నూర్, అంతర్గాం, రామగుండం తదితర పీహెచ్‌సీల పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలతో తనకు అనుబంధం ఉందని తెలిపారు.క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రస్తుత వేతనాలు సరిపోవడం లేదని, వారి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని సంధ్యారాణి అన్నారు. వారి సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించి అండగా నిలవాలని కోరారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆశా కార్యకర్తలు చేపట్టే ఉద్యమాలకు తన మద్దతు ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలుక భారతి, మహిళా మోర్చా నాయకులు సులువ పద్మ, చల్ల శోభారాణి, ఎల్తూరి సరిత, పరకాల శీలత, ఉరగొండ అపర్ణ, మినుగు మనోహరతో పాటు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

పర్వదినాల తేదీలు ప్రకటించిన బ్రాహ్మణ సేవా సంఘం



గోదావరిఖని ,ప్రభాతవార్త: బతుకమ్మ, విజయదశమి, దీపావళి పర్వదినాల సందర్భంగా నిర్వహించనున్న పూజలు, కార్యక్రమాల తేదీలను శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రామగుండం కార్పొరేషన్ ఏరియా ప్రకటించింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు రుద్రపట్ల ప్రవీణ్‌శర్మ, ప్రధాన కార్యదర్శి అత్తెన చంద్రశేఖరశర్మ మంగళవారం ఒక ప్రకటన విడు దల చేశారు.ఈ నెల 10న చిన్న బతుకమ్మ, 18న సద్దుల బతుకమ్మ, 20న విజయదశమి వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపా రు. నవంబరు 8న దీపావళి పండుగ సందర్భంగా ధనలక్ష్మీ పూజలు నిర్వహిం చడంతోపాటు ఉదయం నరక చతుర్దశి హారతులు ఉంటాయని పేర్కొన్నారు. నవంబరు 8న అమావాస్యతో పాటు స్వాతి నక్షత్రం ఉండటంతో అదే రోజు కేదారేశ్వర వ్రతాలు, గతంలో నిర్వహించలేకపోయిన నోములు, కొత్త నోములు నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఆయా పర్వదినాల సందర్భంగా జరిగే కార్యక్రమాల్లో భక్తులు పాల్గొనాలని సంఘం ప్రతినిధులు కోరారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు 8 మంది గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ఎంపిక

గాయత్రీ విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్

పెద్దపల్లి, ప్రభాతవార్త: జిల్లాస్థాయి సెలక్షన్లో ప్రతిభ చాటిన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని గాయత్రీ



విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. గోదావరిఖనిలో నిర్వహించిన జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ సెలక్షన్లో ప్రతిభ కనబరిచిన గాయత్రీ విద్యానికేతన్, పెద్దపల్లి విద్యార్థుల్లో 8 మంది అండర్ 13 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అల్లెంకి శ్రీనివాస్, గాయత్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి అభినందించారు. విద్యార్థులు విద్యలో మాత్రమే కాకుండా క్రీడా రంగంలోనూ ప్రతిభను ప్రదర్శించి భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులు అక్టోబర్ 16న హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజేందర్, పీఈటీ అజయ్, మహేందర్ పాల్గొన్నారు.

పాఠశాల సౌకర్యాల కల్పనకు సహకరిస్తా

18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్
తెనుగువాడ ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త: పాఠశాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాల కల్పనలో తన వంతు సహకారం అందిస్తానని 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని తెనుగువాడ ప్రభుత్వ పాఠశాలకు మంగళవారం సౌండ్ బాక్స్‌ను బహూకరించారు. పాఠశాలలో జరిగే ప్రార్థనలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఈ సౌండ్ బాక్స్ ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తానని కొలిపాక సంపత్ పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో పాఠశాలకు అవసరమైన మరిన్ని సౌకర్యాలను సమకూర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. సౌండ్ బాక్స్ అందించిన కౌన్సిలర్‌కు ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల అవసరాన్ని గుర్తించి సౌండ్ బాక్స్ ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యశాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య, గంగుల సతీష్, భూతగడ్డ తిరుపతి, వేల్పుల రాజేశం, మోటం శంకర్, ఆశాలు, వేల్పుల సంతోష్, గంగుల సంతోష్, కొలిపాక రాము, కొలిపాక గంగారాజు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ స్తంభాల తయారీ కేంద్రంతో తీరనున్న అవస్థలు

బల్వంతపూర్‌లోయూనిట్‌ను పరిశీలించిన ఎన్పీడీసీఎల్ సి.ఎం.డి వరుణ్ రెడ్డి

మల్యాల, ప్రభాతవార్త; విద్యుత్ స్తంభాల కొరతను అధిగమించేందుకుగాను మల్యాల మండలం బలవంతపూర్ లో ఏర్పాటుచేసిన స్తంభాల తయారీ యూనిట్ ను మంగళవారం టీజీ ఎంపీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి పరిశీలించారు, ఈ యూనిట్ వల్ల రోజుకి 500 నుండి 700 వరకు విద్యుత్ స్తంభాలు తయారీ సామర్థం కలిగి ఉంటుందని దీనివల్ల తెలంగాణ ఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ పోల్స్ కొరత తగ్గి స్తంభాల సరఫరా పెరిగి వేగంగా విద్యుత్ మౌలిక వసతులను అభివృద్ధిలోకి వస్తాయన్నారు, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా కొత్త విద్యుత్ లైన్ లో సబ్ స్టేషన్ లో నెట్వర్క్ విస్తరణ పనులు చేపడుతున్న సమీపంలో విద్యుత్ స్తంభాల డిమాండ్ పెరుగుతుందని ఈ నేపథ్యంలో స్థానికంగా విద్యుత్ స్తంభాల తయారీ సరఫరా అందుబాటులోకి రావడం వల్ల విద్యుత్ సరఫరా, అభివృద్ధి పనులకు మెరుగుపడుతుందన్నారు, సుమారు 6 ఎకరాల విస్తీర్ణం లో నెలకొల్పిన ఈ యూనిట్ ద్వారా మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల లో స్తంభాల కొరత నిర్మూలించడంతో పాటుతో పాటు జగిత్యాల, కరీంనగర్ జిల్లాలలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు



అనుగుణంగా విద్యుత్ సరఫరా, విద్యుత్ లైన్ల విస్తరణకు వినియోగదారులకు పోల్స్ కొరత లేకుండా ఇబ్బందులు తొలగిపోతాయన్నారు, ఈనెల 31 నాటికి విద్యుత్ స్తంభాల సరఫరా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు, కార్యక్రమంలో ఎంపీడీసీఎల్ డైరెక్టర్లు మోహన్ రావు, మధుసూదన్ రావు, జగిత్యాల ఎస్సీ సుదర్శనం, డి ఈ గంగారం విద్యుత్ అధికారులు పాల్గొన్నారు,

బాధిత కుటుంబాలను పరామర్శించిన వన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి

మల్యాల, ప్రభాతవార్త; అనారోగ్యం ,ఇతర కారణాలతో మరణించిన మల్యాల మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలను మంగళవారం సాయంత్రం కరీంనగర్ వన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు, మల్యాలకు చెందిన జవ్వాజి లచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. ముత్యంపేట (కొండగట్టు) కు చెందిన బుర్ర నరేష్ గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నరేశ్ కుటుంబానికి రూ.



అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ అందించిన కౌన్సిలర్ రాజశేఖర్

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని నాలుగవ వార్డులో గల అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ఫ్యాన్ లేకపోవడంతో ఉక్కపోతలో ప్లీజ్ రా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కౌన్సిలర్ కనుమల్ల రాజశేఖర్ నూతనంగా కొనుగోలు చేసిన ఫ్యాన్ ను స్వయంగా కొనుగోలు చేసి తీసుకువచ్చి అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజశేఖర్ ను చిన్నారుల తల్లిదండ్రులు అభిమందించారు.

మల్యాల జగిత్యాల కు షటిల్ బస్సు నడపాలి



మల్యాల ,ప్రభాతవార్త: మల్యాల మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రమైన జగిత్యాలకు ఆర్టీసీ అధికారులు షటిల్ బస్సును నడపాలని మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్ కోరారు, మండల కేంద్రం అయినప్పటికీ జగిత్యాలకు వెళ్లాలంటే పెగడపల్లి, ఆర్నకొండ వెళ్లే బస్సులను ఆశ్రయించాల్సి వస్తుందని, దీనివల్ల అప్పటికే పల్లెల నుండి పరిమితికి మించి ప్రయాణికులతో వస్తున్న బస్సులలో ప్రయాణానికి డ్రైవర్లు నిరాకరిస్తున్నారని అన్నారు, జగిత్యాల నుండి నేరుగా మల్యాలకు బస్సు సౌకర్యం లేనందున ఈ రెండు బస్సులేఖి వయాఖి మల్యాల నుండి వెళ్తున్నందున మల్యాల ప్రయాణికులకు జగిత్యాల వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు, ఇప్పటికైనా జగిత్యాల ఆర్టీసీ డిపో అధికారులు మల్యాల, జగిత్యాల మధ్య షటిల్ బస్సును నడిపి ప్రయాణికుల అవస్థలు తొలగించాలని కోరారు,

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం...

రామడుగు, ప్రభాతవార్త :రామడుగు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో, వరుణ్ హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో గ్రామ పంచాయతీ ఆవరణలో



ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఇట్టి వైద్య శిబిరం లో దాదాపు 200 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి కంటి అద్దాలు అందించారు. వైద్య శిబిరం నిర్వహించినందుకు గ్రామస్తులు హాస్పి టల్ యాజమాన్యానికి,గ్రామ పంచాయతీ పాలకవర్గం కు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహమ్మద్ మొహిజ్,ఉప సర్పంచ్ పెందోట రాజు, పాలకవర్గం వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్, కర్నె శ్రీలత శ్రీనివాస్,ఎండి ఆరీఫ్,సిరికొండ పల్లవి సాయి తేజ, మ్యాడారం అర్చన అనిల్,నీలం అరుణ లక్ష్మణ్,రాగం స్వప్న రవి,సామంతుల సుజాత తిరుపతి,కారుపాకల నరేష్,మామిడి శ్రవణ్,చంద అనిల్, మామిడి కుమార్, సిరిగిరి వెంకటేశం, హాస్పిటల్ యాజమాన్యం,గ్రామస్తులు పాల్గొన్నారు.

దేశం, ధర్మం కోసం హిందువులంతా ఐక్యంగా ఉండాలి... సురేష్ ఆత్మరామ్

రామడుగు, ప్రభాత వార్త : దేశం కోసం ధర్మం కోసం హిందువులంతా ఐక్యంగా ఉండాలని కొండగట్టు గిరి ప్రదక్షణ సంకల్పకర్త సురేష్ ఆత్మరామ్ అన్నారు. శివాజీ యువసేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో మంగళవారం నిర్వహించిన హిందూ శంఖారావం కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మొదట స్థానిక విద్యానగర్ చౌరస్తాలోని శివాజీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి అక్కడి నుండి ర్యాలీగా ప్రధాన రోడ్డు వెంబడి వైశ్య భవన్ కు చేరుకున్నారు. అనంతరం ఆత్మారామ్



మాట్లాడుతూ ప్రతి ఒక్క హిందువు ధర్మం కోసం దేశం కోసం కఠినంగా వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైనదని అన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి అనేక మార్గాలలో కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేన రాష్ట్ర అధ్యక్షులు తోట మధుకర్, మహిళా భక్త గుల్లపల్లి త్రివేణి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేకల ప్రభాకర్ యాదవ్, రామడుగు మండల అధ్యక్షుడు మోడీ రవీందర్, బిజెపి నాయకులు హిందూ బంధువులు ప్రజలు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త





జిల్లా క్రీడా పోటీలలో బంగారు పతకాలు సాధించిన సిద్ధార్థ విద్యార్థులు

అభినందించిన విద్యా సంస్థల చైర్మన్ శ్రీపాల్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: జిల్లాస్థాయి అథ్లెటిక్, స్పోర్ట్స్ విభాగాల్లో తమ సత్తా చాటిన సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలలో స్పోర్ట్స్ స్కూల్ అంబేద్కర్ స్టేడియం లో వాలీబాల్, కో కో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఆ పోటీలలో చొప్పదండి మండలం సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నుండి వివిధ విభాగాలలో విద్యార్థులు పాల్గొని తమ అద్భుత ప్రతిభ కనబరిచి వివిధ పతకాలు సాధించారు. అండర్ 17 విభాగంలో ఎం. ఓమేష్ కబడ్డీ బంగారు పతకం, ఎ. జశ్వంత్ వాలీబాల్ బంగారు పతకం, పి. లయ వర్ధన్ ఖోఖో వెండి పతకం, పి. లయవర్ధన్ అథ్లెటిక్స్ కాంస్య పత కం, అండర్ 14 విభాగంలో వై.మృధుల్ షాట్‌పుట్ కాంస్య పతకం, కె. సూర్య కబడ్డీ వెండి పతకం, ఎం. విశ్వ ఖోఖో బంగారు పతకం సాధించి, జోనల్ స్థాయి ఆడేందుకు అర్హత సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేసి, విజేతలను అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తమ పాఠశాల చదువు తో పాటు, విద్యార్థుల సమగ్రాభివృద్ధికై ఎల్లవేళలా పాటుపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తదితరులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యేను సన్మానించిన మున్సిపల్ పాలకవర్గం

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణం లోని తోగురుమామిడి కుంట కు వెళ్లే రహదారి లో ఎస్సారెస్పీ ప్రధాన డి 86 కాలువ పై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకొని ప్రమాదాన్ని తలపిస్తుండడంతో పాటు ఆ ప్రాంత ప్రజలు అనునిత్యం బ్రిడ్జిపై నుండి వెళ్లడానికి భయభ్రాంతులకు గురవుతున్న నేపథ్యంలో చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రతిపాదనలు తయారు చేయడంతో పాటు ప్రభుత్వానికి నివేదించడమే తరువాయి 80.20 లక్షల నిధులను మంజూరు చేయించారు. దీంతో చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చొప్పదండి పట్టణాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దండి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, కొత్త సుమలత గంగారెడ్డి, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాజన్న ఆలయాన్ని కృష్ణశిలలతో శాస్త్రీయ పద్ధతిలో నిర్మించాలి

కాంక్రీట్ నిర్మాణంతో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయొద్దు
రైతులకు నవంబర్ వరకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలి
సిరిసిల్ల సెస్‌లో రూ.32 కోట్ల అవినీతిపై విచారణ జరపాలినేరెళ్ల బాధితులకు కోటి పరిహారం, మూడు ఎకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి
తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

వేములవాడ ప్రభాత వార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కాంక్రీట్‌తో కాకుండా కృష్ణశిలలతో, ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రాజన్న ఆలయానికి వేల ఏళ్ల చరిత్ర ఉందని, ఆలయ నిర్మాణం ఆలస్యమైనా సరే భవిష్యత్ తరాలకు నిలిచిపోయేలా కృష్ణశిలలతో నిర్మించాలని సూచించారు. వేములవాడ కు చేరుకున్న ఆమెకు నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం భీమన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.విలేకరుల సమావేశంలో కవిత పలు అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆలయానికి సంబంధించిన నిర్మాణాలు, కోడెల సంరక్షణ, పట్టణంలోని రోడ్లు, డ్రైనేజీ, సాగునీరు, విద్యుత్, నేరెళ్ల బాధితులు, సెస్ అవినీతి, విద్యా-వైద్య రంగాల్లోని సమస్యలను ఆమె ప్రస్తావించారు.కోడెలకు పశుగ్రాసం అందించాలివేములవాడ రాజన్న ఆలయానికి ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉందని కవిత అన్నారు. కోడె మొక్కుల సంప్రదాయానికి ఎంతో విశిష్టత ఉందని, అయితే ఆలయంలో కోడెలు సరైన పశుగ్రాసం లేక మృతి చెందడం బాధాకరమన్నారు. మృతి చెందిన కోడెలకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలు కూడా నిర్వహించడం లేదని ఆరోపించారు. ఆలయ అధికారులు కోడెలకు మెరుగైన పశుగ్రాసం, సంరక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.కాంక్రీట్‌తో ఆలయ నిర్మాణం వద్దువేములవాడ రాజన్న ఆలయానికి రూ.250 కోట్లు ఇచ్చామని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయని కవిత అన్నారు. ఆలయ నిధుల విషయంలో రాజకీయాలు చేయకుండా నిర్మాణ నాణ్యతపై దృష్టి పెట్టాలని సూచించారు. కృష్ణశిల అందుబాటులో ఉన్నప్పుడు, ఆగమ శాస్త్రం తెలిసిన నిపుణులు ఉన్నప్పుడు కాంక్రీట్‌తో నిర్మాణం ఎందుకు చేపడుతున్నారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.వేములవాడలో రోడ్లు, డ్రైనేజీ అధ్వానంవేములవాడ పట్టణంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, ఎక్కడ చూసినా దుమ్ము కనిపిస్తోందని విమర్శించారు. కూరగాయలు, పండ్ల వ్యాపారులు దుమ్ములోనే వ్యాపారం చేస్తుండటంతో వారి ఆరోగ్యంపై ప్రభావం పడుతోందన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన మార్కెట్లు వినియోగంలోకి రాకపోవడం, మరో మార్కెట్ నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడం దురదృష్టకరమన్నారు. రుద్రమ చెరువు అపరిశుభ్రంగా మారిందని, పట్టణానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ అవసరమని పేర్కొన్నారు.రైతులకు నవంబర్ వరకు 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వాలివర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నవంబర్ వరకు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు చేసినా, ఇతర మార్గాల్లో సమకూర్చినా రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందేనన్నారు. ఈ అంశంపై పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు.సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలికాళేశ్వరం ప్రాజెక్టుతో వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాలకు ఇప్పటి వరకు ఆశించిన ప్రయోజనం కలగలేదని కవిత విమర్శించారు. అప్పర్ మానేరు-మిడ్



మానేరు లింక్‌ను పూర్తి చేస్తే లక్షా 10 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చున్నారు. రుద్రంగి రిజర్వాయర్‌ను పూర్తి చేస్తే సుమారు 63 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉందని తెలిపారు.దూమ్‌పేట వద్ద రిజర్వాయర్ నిర్మించి నీటిని లిఫ్ట్ చేస్తే కథలాపూర్, మేడిపల్లి ప్రాంతాలకు, ఎర్రకుంట-పటేల్ చెరువులను అనుసంధానం చేసి రిజర్వాయర్ నిర్మిస్తే వేములవాడ, చందుర్తి, కోనరావుపేట మండలాలకు సాగునీరు అందుతుందని చెప్పారు.సెస్‌లో రూ.32 కోట్ల అవినీతిపై విచారణ జరపాలిసిరిసిల్ల సెస్ సహకార విద్యుత్ రంగంలో చరిత్ర సృష్టించిన సంస్థ అని కవిత అన్నారు. సెస్‌లో రూ.32 కోట్ల అవినీతి జరిగిందన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు జరిగిన అగ్నిప్రమాదంలో కీలక ఫైళ్లు కాలిపోయాయని, ఆధారాలు మాయం చేసే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు.నేరెళ్ల బాధితులకు పూర్తి న్యాయం చేయాలినేరెళ్ల బాధితుల పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి వారిని మళ్లీ మోసం చేశారని కవిత ఆరోపించారు. కొందరికి రూ.5 లక్షలు, మరికొందరికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వడం సరిపోదన్నారు. ప్రతి బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం, మూడు ఎకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.నేరెళ్ల ఘటనకు సంబంధించిన పాత నివేదికలు, బాధితులపై అధికారులు రూపొందించిన నివేదికలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఘటనపై శ్వేతపత్రం విడుదల చేయాలని సిరిసిల్ల ఎస్పీని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.రేవంత్-మహేష్ గౌడ్ జోడీపై విమర్శలుసీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్‌పై కవిత తీవ్ర విమర్శలు చేశారు. ఇద్దరూ తమది మంచి జోడీ అని చెప్పుకుంటున్నప్పటికీ, వారి మాటల్లో మాత్రం భిన్నాభిప్రాయాలు కనిపిస్తున్నాయని, అందుకే అది ఇడుపు కాయితం జోడీ"లా ఉందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ప్రతి సమస్యపై కమిటీలు వేస్తూ కాలయాపన చేస్తోందని విమర్శించారు.విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యంప్రతి గ్రామంలో పాఠశాల, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలన్నదే తమ విధానమని కవిత తెలిపారు. కార్పొరేట్ విద్య పేరుతో ప్రజలను దోచుకోవడాన్ని అడ్డుకోవాలని, తమిళనాడు తరహాలో విద్యా కమిషన్ ఏర్పాటు చేసి ఫీజులను నియంత్రించాలని కోరారు.సిరిసిల్ల జేఎన్టీయూ కళాశాలలో ల్యాబ్‌లు, హాస్టళ్ల కొరత ఉందని, మెడికల్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ప్రధాన స్రవంతి పార్టీలకు ధీటుగా పోరాటం చేస్తామని కవిత ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రక్షణ సేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

డెంగ్యూ, వైరల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డా. రామ్ రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

డెంగ్యూ, వైరల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డా. రామ్ రెడ్డి ద్యావ సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే నిరక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి. జ్వరం ఉన్న సమయంలో తగినంత నీరు, వీళీళీ మరియు ఇతర ద్రవ పదార్థాలు తీసుకుంటూ విశ్రాంతి తీసుకోవాలి.డెంగ్యూ లేదా వైరల్ జ్వరం అనుమానం ఉన్నప్పుడు స్వయంగా



మందులు వాడకుండా వైద్యుల సలహా తీసుకోవాలి. నిరంతర వాంతులు, తీవ్రమైన కడుపునొప్పి, రక్తస్రావం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా తీవ్రమైన నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలని డాక్టర్ నరసింహా చారి జ్వరాన్ని నిరక్ష్యం చేయకుండా, ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించడం

ఈడుగు శంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి: ప్రభాతవార్త

ఈడుగు శంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం సనుగుల గ్రామంలో విప్లవకారుడు ఈడుగు శంకర్ సంస్మరణ కార్యక్రమం మంగళవారం జరిగింది.సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బొడిగ లావణ్య అనిల్. ఉప సర్పంచ్ స్వామి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ నాయకులు చింతపంటి రామస్వామి. నాగరాజు. పులి సత్యం గౌడ్. పాషా తదితరులు పాల్గొన్నారు

వేములవాడ వార్త



న్యాయవాదిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

వేములవాడ కోర్టు ముందు నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

సిరిసిల్ల న్యాయవాది బోదాసు రమేష్ పై గత నెల 25న దాడి చేయడమే కాకుండా దుర్భాషలాడిన వ్యక్తులపై ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసిన పోలీసులు తిరిగి న్యాయవాదిపై కౌంటర్ కేసు నమోదు చేయడం దారుణమని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిట్టల మనోహర్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. మంగళవారం న్యాయవాదులు కోర్టు ప్రధాన ద్వారం ముందు నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు కేసును రాజీ కుదిరిచే ప్రయత్నం గా న్యాయవాదిపై కౌంటర్ కేసు పెట్టడం న్యాయవాదుల అక్కరు హక్కులకు భంగం కలిగించడమేనని, వెంటనే న్యాయవాదిపై నమోదు చేసిన కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ,రేగుల దేవేందర్, కందుల క్రాంతి కుమార్, గడ్డం సత్యనారాయణరెడ్డి, నక్క దివాకర్, నాగుల సంపత్, మాదాసు దేవయ్య, బొజ్జ నరేష్, జెట్టి శేఖర్, వడ్లకొండ శ్రీకాంత్, ఉల్లెందుల అనిల్, గుడిపల్లి మహేష్, పొత్తూరు మల్లేశం మహిళా న్యాయవాదులు, అన్నపూర్ణ, జక్కుల పద్మ,తదితరులు పాల్గొన్నారు

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి



బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపులను తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇంచార్జి ఎంపీడీవో శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎడపల్లి పరుశ రామ్ మాట్లాడుతూ తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బిల్ట్ షాపులను రద్దు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ షాపుల క్రయవిక్రయాల వల్ల చాలామంది మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు ఉదారి నరసింహ చారి,మండల నాయకులు మెరుపుల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

జోగాపూర్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సభ

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో మంగళవారం సభ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో ప్రతి మంగళవారం గ్రామపంచాయతీ పాలకవర్గం.విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో రాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు. గర్భవతులకు,బాలింతలకు మంచి పౌష్టికాహారాన్ని అందివ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఆరోగ్యలక్ష్మి ద్వారా అందచేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం. అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీధర్. ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ. ఉప సర్పంచ్ గంట మల్లేశం. అంగన్వాడి ఉపాధ్యాయులు రమాదేవి మోనిక. పిల్లల తల్లులు పాల్గొన్నారు.

ఈనెల 8న మంథని మున్సిపాలిటీ యాదవ సంఘం కమిటీ ఎన్నిక

మంథని ప్రభాతవార్త

:అఖిల భారత యాదవ సంఘం మంథని మున్సిపాలిటీ కమిటీ ఎన్నిక ఈ నెల 8న గురువారం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షులు పెర్షవేనా మోహన్ యాదవ్, వేముల లక్ష్మయ్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.మంథని పట్టణంలోని రెడ్డి బాంక్వెట్ హాల్ లో ఉదయం 10 గంటలకు ఈ సమావేశం నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. నూతన మున్సిపల్ కమిటీ ఎన్నికతో పాటు సంఘం బలోపేతంపై చర్చించనున్నట్లు తెలిపారు.ఈ ఎన్నికకు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన యాదవ సంఘం కుల బాంధవులు, మంథని పట్టణంలోని యాదవ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ



కార్యక్రమానికి యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ యాదవు తదితరులు పాల్గొనున్నట్లు వారు తెలిపారు.





బతుకమ్మ నిమజ్జన ఘాట్ పనులను. పరిశీలించిన

ఆర్.జి త్రీ జీఎం

రామగిరి ప్రభాతవార్త

బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిమజ్జన ఘాట్ వద్ద అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక సోలార్ కంట్రోల్ కార్యాలయం వద్ద గల బొక్కల వాగు వద్ద ఏర్పాటు చేస్తున్న, బతుకమ్మ నిమర్జన ఘాట్ పనులను ఆయన పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే మహిళలు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఘాట్ పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, భద్రతా చర్యలు తదితర అంశాలపై అధికారులతో సమీక్షి ంచారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు,యం.రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, ఎస్పోటుజియం యం.రామ్మోహన్, డి జి ఎం ఎస్.రవి కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి సంస్థ పెద్దపీట అర్ జీ త్రీ జి.యం

నూతన తాగునీటి పైపు లైన్ పనులకు భూమిపూజ

రామగిరి ప్రభాతవార్త

ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి సంస్థ పెద్దపీట వేస్తుందని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.సెంటినరీ కాలనీ వాసుల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, సుమారు 07 కోట్ల తో, పోతన కాలనీ ఫిల్టర్ బెడ్ నుండి సెంటినరీ కాలనీ ఫిల్టర్ బెడ్ వరకు సుమారు 8.2 కిలోమీటర్ల నూతన తాగునీటి పైపు లైన్ పనులకు మంగళవారం స్థానిక సోలార్ మెయిన్ కంట్రోల్ కార్యాలయ సమీపంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న పైప్ లైన్ వేసి చాలా కాలమైనందున తరచూ మరమ్మత్తులు రావడంతో నీటి సరఫరాకు అంతరాయం,కలుగుతుందని, అందుచేత నూతన పైప్ లైన్ ఏర్పాటు చేస్తున్నాని, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు సింగరేణి యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందన్నారు.కాలనీలో తాగునీటి సరఫరాను మరింత మెరుగు పరిచేందుకు నూతన పైపు లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి కాలనీ వాసులకు



అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం తో పాటు వారి కుటుంబాల సౌకర్యాలకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధం తదితర మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, ఎస్పోటుజియం యం. రామ్మోహన్, సివిల్ డిజియం ఎస్.రవి కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు మనోజ్ కుమార్, డి.శ్రీనివాస్, కాంట్రాక్టర్ మాధవరావు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పేట లో పోలీసులనాకా బంది

110 లీటర్ల గుడుంబా

35 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట గ్రామంలో సోమవారం రాత్రి గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ నాకాబంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ఇండ్లను సోదా చేశారు అనుమానిత వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 110 లీటర్ల గుడుంబా (అక్రమ స్వేదన మద్యం) ను స్వాధీనం చేసుకుని, నిందితులపై 3 కేసులు నమోదు చేశారు. అదేవిధంగా, ద్విచక్ర వాహన ఉల్లంఘనలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టి, 35 బైక్‌లను స్వాధీనం చేసుకుని, 8 పెట్టీ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు



చేసుకోవాల్సిన ఆవశ్యకత, మాదకద్రవ్య దుర్వినియోగ నివారణ ఇతర సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. అక్రమ మద్యం ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మంథని గోదావరిఖని సీఐలతో పాటు మంథని, రామగిరి ఎస్ఐ లు పాల్గొన్నారు.



భార్యామణి లఘు చిత్రం షూటింగ్ ప్రారంభం

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం లోక కేసారం శివారులో గల మాజీ సర్పంచ్ మంజూర్ ఫామ్ హౌస్ లో భార్యామణి లఘు చిత్రం షూటింగ్ మంగళవారం ప్రారంభమైంది.కుటుంబ కథా చిత్రంతోరూపొందుతున్న ఈ చిత్రాన్ని ప్రముఖ చిన్న చిత్రాల దర్శకుడు నిర్మాత తెలంగాణ లైఫ్ సినిమా ఛానల్ అధినేత రావపల్లి కుమార్ పటేల్ నేతృత్వంలో రూపుదిద్దుకుంటుంది. నిర్మాతగా గోలి తిరుపతి పటేల్ వ్యవహరిస్తున్నారు. ముహూర్తం షార్ట్ ను సీనియర్ జర్నలిస్టు రేఖ రెడ్డి పై చిత్రీకరించారు. ఈ చిత్రాన్ని ద్వారా ఆదరించాలని తెలంగాణ చిన్న సినిమాల ఛానల్ ద్వారా త్వరలో విడుదల కాబోతుందని. దీనికి గాను తారాగణం గోలీ తిరుపతి పటేల్ ,రేఖా రెడ్డి, స్వరూప, రోజా, పద్మ, విజయ పటేల్, సంపత్ కుమార్, నక్క శ్రీనివాస్, కెమెరామెన్ నాయిని బాలు ఎడిటింగ్ ఆకన భాస్కర్, ప్రముఖ కొరియోగ్రాఫర్ పులిపాక దేవా, మానస తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం

ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ (బాలుర) కళాశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం పొందుతూ, భోజనానికి సంబంధించిన ఇబ్బందులు లేకుండా తమ చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవతో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ వారి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న ఉదయం అల్పాహార పథకం నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమము ద్వారా విద్యార్థుల హాజరు శాతం కూడా పెరిగిందన్నారు.విద్యార్థులకు విద్యతో పాటు అవసరమైన పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం,



విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు.విద్యార్థుల సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలను కొనసాగించేందుకు మున్సిపల్ పాలకవర్గం ఎల్లప్పుడూ సహకరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు మాచిడి రాజు , పెంటరి రాజు, ఎల్లెంకి వంశీధర్, కళాశాల ప్రిన్సిపాల్ ఉష, నాయకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యువజన సంఘాల పక్షాన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు

యువజన సంఘా సమితి జిల్లా అధ్యక్షుడు అమిరి శెట్టి భూమిరెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం కు క్రీడా మినీ స్టేడియం 12 కోట్ల తో మంజూరు చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు జిల్లా యువజన సంఘాల

సమితి జిల్లా అధ్యక్షుడు అమిరి శెట్టి భూమిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల కు మేలు చేసిన మహోన్నత నాయకుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

వేగురుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నందికొండ రామ్ రెడ్డి రాం రెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త



: మండలంలోని వేగురుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నందికొండ రాం రెడ్డి ని నియమించినట్లు మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. గ్రామానికి చెందిన నంది కొండ రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం చేస్తున్న సేవలకు గుర్తించి గ్రామ శాఖ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఊటూరు ప్యాక్స్ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులకు రాం రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తమ వంతు కృషి చేస్తానని రాంరెడ్డి అన్నారు.

డ్రిప్ వినియోగంపై రైతులకు అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో రైతులకు డ్రిప్ (బిందు సేద్యం) వినియోగం, నిర్వహణ మరియు శుభ్రపరిచే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన గుండేటి తిరుపతిరెడ్డి తోటలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులకు డ్రిప్ పరికరాల వినియోగం, వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాల్సిన అవసరం, డ్రిప్ ద్వారా నీటిని సమర్థవంతంగా వినియోగించుకునే పద్ధతులపై వివరించారు.ఈ సందర్భంగా డ్రిప్ పైపుల్లో పేరుకుపోయే మలినాలను తొలగించడం, ఫిల్టర్లను శుభ్రం చేయడం, పరికరాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు ప్రాక్టికల్‌గా వివరించారు. డ్రిప్



సేద్యంతో నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంటలకు అవసరమైన నీటిని సమపాళ్లలో అందించవచ్చని సూచించారు.కార్యక్రమంలో హెచ్ ఇ వో వంశీకృష్ణ, కుమార్ కంపెనీ ప్రతినిధి సురేష్, తిరుపతి, ఆదర్శ్‌తో పాటు రైతులు నెరేళ్ల రాజిరెడ్డి, స్వామిరెడ్డి, గడ్డం గంగారెడ్డి, పర్శ మల్లయ్య, నల్ల లక్షి మ్మరెడ్డి, గడ్డం గంగరాజం, రాజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనోత్పత్తితో అదనపు ఆదాయం

ధర్మపురి, ప్రభాతవార్త:

నాణ్యమైన విత్తనోత్పత్తి ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభించడంతో పాటు స్థానికంగా నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి వస్తాయని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, జగిత్యాల కోఆర్డినేటర్ డా. తిరుపతి అన్నారు. జైన రైతు వేదికలో వరిలో విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాబార్డు ఆర్థిక సహకారంతో చేపట్టిన ప్రాజెక్టులో భాగంగా జైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఆర్ఎన్ఆర్15048 రకం వరి విత్తనోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.విత్తనోత్పత్తికి నాణ్యమైన మూల విత్తనాన్ని ఎంపిక చేసుకుని, ఇతర రకాలతో కల్తీ కాకుండా జాగ్రత్తలు పాటించాలని సీనియర్ శాస్త్రవేత్త



డా. శ్రీనివాస్ సూచించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డా. స్వాతి మాట్లాడుతూ వరికి సోకే తెగుళ్లు, పురుగుల నివారణకు సకాలంలో చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజకుమార్, విస్తరణ అధికారి మంజుల, రైతులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని మంత్రికి వినతి

ధర్మపురి, ప్రభాతవార్త:

తీగల ధర్మారం గ్రామంలోని పురాతన శ్రీ దుర్గామాత ఆలయానికి కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ను ఆలయ కమిటీ ప్రతినిధులు మంగళవారం కోరారు. ఈ మేరకు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ధర్మపురి మండలంలో ఏకైక దుర్గామాత ఆలయంగా ఉన్న ఈ ఆలయానికి భక్తుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ అవసరమని వివరించారు. ఇందుకు రేకుల షెడ్డు మంజూరు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పందిరి అశోక్, మాజీ సర్పంచులు జంగిలి ప్రభాకర్, పందిరి తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ జంగిలి రవీందర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో "ఏసెంట్రా "2కె 26' ప్రారంభం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో "ఏసేంట్రా2కె 26సాంకేతిక సదస్సు మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి నిట్ వరంగల్ ఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె.వి. శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కె.వి. శ్రీధర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతను, నూతన ఆలోచనలను పెంపొందించేందుకు సాంకేతిక సదస్సులు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు పుస్తక పరిజ్ఞానంతో పాటు ప్రస్తుత సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు.ఏసేంట్రా 2k26లో భాగంగా తొలిరోజు టెక్నికల్ క్విజ్, బ్లైండ్ ఇంజనీర్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో తదితర పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను



ప్రదర్శించారు.కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ సభ్యులు వినోద్, సిహెచ్. ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, నిదిని విభాగాధిపతి డాక్టర్ ఏ. వెంకట రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు

వేగురుపల్లి అంగన్వాడి కేంద్రంలో అంగన్ విలన్



మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని వేగురుపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం మండల బిజెపి మండల ఉపాధ్యక్షుడు పోచంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగన్ విలన్ కార్యక్రమం నిర్వహించారు. దేశ ప్రధానినరేంద్ర మోడీ, 25 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పిల్లలకి, గర్భిణీ, బాలింతలకు పండ్ల పంపిణీ చేపట్టారు. అనంతరం అంగన్వాడి టీచర్లకు ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దసాని వెంకట రాజారెడ్డి, గాజా రంగారెడ్డి, కొండయ్య, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో బీజేపీ ఆధ్వర్యంలో అంగన్ మిలాన్ కార్యక్రమం

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని దేవంపల్లి, గట్టుదుద్దనపల్లి, మానకొండూరు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అంగన్ విలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గుర్రాల నిర్మల, బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఆవు దారి విజయ, బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలనకు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్వాడి కేంద్రాలల్లో అంగన్ విలన్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం గర్భని, బాలింతలు, చిన్నారులకు సక్రమంగా అందిస్తున్నారా లేదా అని కేంద్రాల్లో అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ని చిన్నారులకు పండ్లు పంపిణీ చేపట్టారు.



అనంతరం అంగన్వాడీ టీచర్లు కు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సోన్నకుల శ్రీనివాస్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన ప్రదీప్ యాదవ్, ఉపాధ్యక్షులు మర్రి అంజనేయులు, మార్కొండ రమేష్ పటేల్, నందగిరి బలరాం, మండల కార్యవర్గ సభ్యులు యాళ్ల రాజగోపాల్ రెడ్డి, గాడిచర్ల భూమయ్య ఆరేపల్లి సునంద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పురుగు మందులసురక్షితవినియోగంపైఅవగాహన



చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో రైతులకు పురుగు మందుల సురక్షి త వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు పురుగుల మందుల సురక్షి త వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రైతులకు సూచనలు చేశారు.మందు కలిపేటప్పుడు, పిచికారీ చేసేటప్పుడు మాస్క్, గ్లౌజులు, గాగుల్స్, పూర్తి చేతుల దుస్తులు, బూట్లు ధరించాలన్నారు.మందును చేతులతో కల్పవద్దని తగిన పరికరాలను ఉపయోగించాలన్నారు.పిచికారీ సమయంలో తినడం, తాగడం, పొగ త్రాగడం, పాన్.గుట్కా వాడటం చేయకూడదన్నారు.గాలి బలంగా వీచే సమయంలో పిచికారీ చేయకూడదని.గాలి దిశకు అనుగుణంగా పిచికారీ చేయాలన్నారు.పిచికారీ చేసిన తర్వాత చేతులు, ముఖం. శరీరాన్ని సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలన్నారు.దుస్తులను విడిగా ఉతకాలన్నారు.పిచికారీ సమయంలో మాస్క్, చేతి తొడుగులు వంటి రక్షణ పరికరాలు ఉపయోగించాలని, లేబుల్ సూచనలు తప్పనిసరిగా పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విస్తీర్ణ అధికారి ప్రవీణ్. వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు, .

రైతులు వడ్లు పట్టించి విదేశాలకు విక్రయిస్తే అధిక లాభాలు

జిల్లా వ్యవసాయ అధికారి శత్రు నాయక్..

పచ్చునూర్ లో నాబార్డ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

మానకొండూర్, ప్రభాతవార్త :

రైతులు కష్టపడి పండించిన వడ్లను పట్టించి న బియ్యాన్ని ఇతర దేశాలకు విక్రయిస్తే అధిక లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శత్రు నాయక్ తెలిపారు. మంగళవారం మానకొండూరు మండలంలోని ఊటూరు ప్రాథమిక సహకార సంఘం ద్వారా నాణ్యమైన విత్తన ఉత్పత్తి, సరఫరా వ్యవసాయ ఆహార అభివృద్ధి కార్యక్రమాన్ని పచ్చునూరు గ్రామ రైతు వేదికలో నాబార్డ్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శత్రు నాయక్ మాట్లాడుతూ రైతులు తొందరపాటుతో పచ్చి వడ్లను దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. రైతులందరూ ఏకతాటిగా ఉంటూ



వడ్లను పట్టించి బియ్యాన్ని ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేస్తే రైతులు అధిక లాభాలు పొందవచ్చని, రైతులకు అండగా అన్ని విధాలుగా సహకరిస్తామని భరోసా కల్పించారు. రైతులు పంట సాగులో అధిక ఎరువులను వాడవద్దని సూచించారు. పంట సాగులో పురుగుల మందును అవసరం మేరకే వాడాలని సూచించారు. నీటి లభ్యత అనుగుణంగా స్వల్పకాలిక రకాలను ఎంపిక చేసుకొని సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ శ్రీధర్, శాస్త్రవేత్త డాక్టర్ జి ఉషారాణి, డాక్టర్. మధుకర్ రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఊటూర్ సొసైటీ సీఈవో మిట్టపల్లి రవీందర్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

భూభారతి రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఓదెల,ప్రభాతవార్త: భూభారతి రీసర్వే ద్వారా భూముల హద్దులను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నిర్ధారించి, సమగ్ర భూ రికార్డులను రూపొందించనున్నట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. రీసర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు రైతులు, ప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.మంగళవారం ఓదెల మండలం ఇందుర్తి గ్రామంలో నిర్వహించిన భూభారతి రీసర్వే అవగాహన సమావేశంలో కలెక్టర్ పాల్గొని గ్రామస్థులకు రీసర్వే ఉద్దేశ్యం, చేపట్టనున్న ప్రక్రియ, ప్రజల భాగస్వామ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణలో చివరిసారిగా 1937లో భూ సర్వే జరిగిందని తెలిపారు. అనేక సంవత్సరాల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో సమగ్ర రీసర్వే నిర్వహించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. గతంలో ఒకే సర్వే నంబర్‌లో ఉన్న భూములు కొనుగోళ్లు, అమ్మకాలు, వారసత్వ బదలాయింపుల కారణంగా అనేక చేతులు మారాయని చెప్పారు. పట్టాదారు పాస్‌పుస్తకాల్లో మార్పులు జరిగినప్పటికీ క్షేత్రస్థాయిలో భూముల ఖచ్చితమైన మ్యాప్ అందుబాటులో లేకపోవడంతో విస్తీర్ణం, హద్దులకు సంబంధించిన సమస్యలు ఏర్పడుతున్నాయని వివరించారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భవిష్యత్‌లో భూ వివాదాలకు అవకాశం లేకుండా చేయడమే రీసర్వే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సర్వే పరికరాల సహాయంతో ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో సర్వే చేసి ఖచ్చితమైన హద్దులను గుర్తిస్తామని చెప్పారు.పెద్దపల్లి జిల్లాలో మొత్తం 190 రెవెన్యూ గ్రామాలు ఉండగా, తొలి దశలో 70 గ్రామాలను రీసర్వేకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు ముందుగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి అనంతరం ఇండ్లు, ప్రభుత్వ ఆస్తులను, వ్యవసాయ భూములను సర్వే చేస్తామని చెప్పారు రోజుకు సుమారు 40 నుంచి 50 ఎకరాల వరకు సర్వే నిర్వహించే అవకాశం ఉందన్నారు రీ సర్వే అనంతరం భూ వివరాలను ప్రజల పరిశీలనకు ఉంచి 21రోజులపాటు అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు అభ్యంతరాల పరిష్కారం అనంతరం తుది భూ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు కింద 5 గ్రామాలలో నిర్వహించిన రిసర్వే ద్వారా సుమారు 99 శాతం భూ సమస్యలను పరిష్కరించగలిగామని కలెక్టర్ తెలిపారు రాబోయే 60 నుండి 70 సంవత్సరాల వరకు ఉపయోగపడేలా పకడ్బందీగా రూపొందిస్తామని చెప్పారు రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలతో సర్వే సమయంలో అందుబాటులో ఉండి సిబ్బందికి సహకరించాలని సూచించారు ఈ సమావేశంలో తహసిల్దార్ వనజ ,సర్పంచులు కంకణాల లావణ్య, పడాల భాగ్యలక్ష్మి ,రెవెన్యూ అధికారులు సర్వే సిబ్బంది ప్రజా ప్రతినిధులు రైతులు ప్రజలు పాల్గొన్నారు

దాడుల వెనుక కుట్రను వెలికితీయాలి

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కందుల సదాశివ్
బీసీలపై కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్



పెద్దపల్లి, ప్రభాతవార్త: దాడుల వెనుక ఉన్న కుట్రను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కందుల సదాశివ్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇటీవల బీఆర్ఎస్ బీసీ సమావేశంలో చోటుచేసుకున్న ఘటనలపై 4 బీసీ సంఘాల నాయకులు తీవ్రంగా స్పందించారు. మంగళవారం పెద్దపల్లిలోని ఆర్కే గార్డెన్‌లో

ఎమ్మెల్యే మంత్రి పేర్లతో పైసా వసూల్

పూజారి ముసుగులో దందా

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :కొందరు దళారులు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఇంచార్జి మంత్రి పేర్లు చెప్పి భారీ మోసానికి ఒడిగడుతు న్నారు. నిఘా పెట్టి నిలువరించాల్సిన అధికారులు కళ్ళు మూసుకుని కూ ర్చుంటున్నారు. నిరుపేదలకు అందించే గృహనిర్మాణం పథకం కింద కట్టిన ఇళ్లను ఇప్పిస్తామ ని చెప్పి భారీ ఎత్తున డబ్బులు వసూల్ చేస్తున్నారు.ఇందులో భాగంగానే హన్మకొండ జిల్లాకేంద్రంలోని శాంపేట లొ నిర్మించిన డబుల్ బెదురూమ్ ఇళ్లలో తక్కువ డబ్బులకే డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు ఇప్పిస్తామని చెప్పి కొందరు ఘరానా మోసానికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు వున్నాయి. ప్రత్యేకించి ఈ గృహనిర్మాణం లోపల వున్న గుడి పూజారి వెంకటాచారి ఒక్కొక్కరి దగ్గర 20 వేల రూపాయల నుండి 50 వేల రూపాయలు వసూల్ చేసినట్లు తెలుస్తుంది.డబ్బులు దండుకుని నెలలు గడిచిపోతున్నప్పటికి ఇళ్ళు



నిర్వహించిన విలేకరుల సమావేశంలో తాడూరు శ్రీమన్నారాయణ, నల్లవెల్లి శంకర్, కందుల సదాశివ్, కామిని రాజేశం మాట్లాడారు. ఈ ఘటనలు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రేరేపణతోనే జరిగాయని వారు ఆరోపించారు. బీసీలపై దాడులు వ్యక్తులపై జరిగినవిగా చూడకుండా మొత్తం బీసీ సమాజంపై జరిగిన దాడులుగా పరిగణించాలని తెలిపారు. బీసీలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కేసుల వ్యవహారం ఎస్సీ-బీసీల మధ్య ఉన్న సోదరభావాన్ని దెబ్బతీసేలా మారకూడదని స్పష్టం చేశారు. బీసీలకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేసులు ఎత్తివేయకపోతే జిల్లావ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో వివిధ బీసీ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధితులకు మరణ ధృవ పత్రం అందజేసిన సర్పంచ్

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన తీగల అమృతమ్మ కుటుంబ సభ్యులకు ఓదెల సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్ మరణ ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌తో పాటు పాలకవర్గ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ఇంటికి వెళ్లి ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించడంతో పాటు మరణ ధృవీకరణ పత్రాన్ని అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న సర్పంచ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్, కార్యదర్శి వెంకట లక్ష్మణ్, వార్డు సభ్యులు గొర్ల శ్రీనివాస్, రాజారాం, పెండం ఓదెలు, అప్పని తిరుపతి, మృతురాలి కుమారులు తీగల సదానందం, తీగల కుమార్, కుమార్తెలు, బంధువులు పాల్గొన్నారు.

నేత్రదాత తీగల అమృతమ్మ సంస్మరణ సభ

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని నేత్రదాత తీగల అమృతమ్మ నివాసంలో మంగళవారం ఆమె సంస్మరణ సభను కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన బంధుమిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. తీగల అమృతమ్మ నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించిన కుటుంబ సభ్యులు సదానందం, కుమార్, కోడలు కొమరమ్మ, శ్యామల, స్వరూపలను సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి జ్ఞాపిక అందజేసి అభినందించారు. నేత్రదానం ద్వారా ఇద్దరు వ్యక్తుల జీవితాల్లో వెలుగులు నింపిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ భీష్మాచారి, క్యాతం మల్లేశం, మేరుగు సారంగం, డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు నేత్రదాత తీగల అమృతమ్మకు ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను అభినందించారు.



ఇప్పించటం లేదు తాము ఇచ్చిన డబ్బులు కూడ తిరిగి ఇవ్వటం లేదని బాధితులు లబోదిబోమని తలలు బాదుకుంటున్నారు. కొంత కాలం ఆర్డిఓ వద్దకు ఫైల్ చేరిందని కొద్దిరోజుల్లోనే పని అయిపోతుందని నమ్మించారాని, మరి కొద్ది రోజులుగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పట్టాలు పంపిణి చేయటానికి సమయం కుదరటం లేదని నమ్మించే చర్యలకు పాల్పాడుతున్నారని బాధితులు ఆవేదన వెక్తం చేశారు. కేవలం గతంలో ఎదో ఓ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి తొ జనంలో దిగిన ఫోటోను చూపిస్తూ తాను గృహనిర్మాణం చేపట్టెందుకు తనకున్న నాలుగు ఎకరాల స్వంత స్థలం ప్రభుత్వానికి ఇచ్చానని, స్థలం ఇచ్చినందుకుగాను 78 డబుల్ బెడ్ రూం ప్లాట్లను కేటాయించినట్లు చెప్పి భారీ మోసానికి పాల్పడినట్టు బాధితులు తెలిపారు. ఒక్కో డబుల్ బెడ్ రూం ప్లాటుకు ఒక్కొక్కరికి రెండు లక్షలనుండి మూడు లక్షలవరకు రేటును కేటాయించి అడ్వాన్స్ గా 20 వేలనుండి 50 వేల రూపాయల వరకు డబ్బులు దండుకున్నట్టు చెప్పారు. ఇలా సుమారు వంద నుండి 150 మంది వరకు చారి చేతిలో మోసపోయినట్టు తెలుస్తోంది.



ప్రజారోగ్యానికి ఆశాలే బలం

సేవలకు గుర్తింపు క్షేత్రస్థాయిలో కీలకం

గోదావరిఖని, ప్రభాతవార్త: ఆశా వర్కర్స్ డే సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని బసంత్‌నగర్ పీహెచ్‌సీ పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి సన్మానించారు. సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆశా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు వైద్య సేవలను చేరవేయడంలో ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కీలకంగా పనిచేస్తున్నారని సంధ్యారాణి పేర్కొన్నారు. వైద్యులు, ఏఎన్ఎంలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణులకు ఆరోగ్య సూచనలు అందించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలకు ప్రోత్సహించడం, వివిధ ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి బాధ్యతలను నిర్వహిస్తున్నారని తెలిపారు.కరోనా సమయంలోనూ ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సేవలు అందించారని గుర్తుచేశారు. ప్రజలకు, ప్రభుత్వ వైద్య వ్యవస్థకు మధ్య వారధిగా పనిచేస్తున్న వారి సేవలకు తగిన గుర్తింపు అవసరమన్నారు. రామగుండం నియోజకవర్గంలోని బసంత్‌నగర్, పట్నూర్, అంతర్గాం, రామగుండం తదితర పీహెచ్‌సీల పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలతో తనకు అనుబంధం ఉందని తెలిపారు.క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రస్తుత వేతనాలు సరిపోవడం లేదని, వారి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని సంధ్యారాణి అన్నారు. వారి సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించి అండగా నిలవాలని కోరారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆశా కార్యకర్తలు చేపట్టే ఉద్యమాలకు తన మద్దతు ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలుక భారతి, మహిళా మోర్చా నాయకులు సులువ పద్మ, చల్ల శోభారాణి, ఎల్తూరి సరిత, పరకాల శ్రీలత, ఉరగొండ అపర్ణ, మినుగు మనోహరతో పాటు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల సౌకర్యాల కల్పనకు సహకరిస్తా

18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్
తెనుగువాడ ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త: పాఠశాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాల కల్పనలో తన వంతు సహకారం అందిస్తానని 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని తెనుగువాడ ప్రభుత్వ పాఠశాలకు మంగళవారం సౌండ్ బాక్స్‌ను బహూకరించారు. పాఠశాలలో జరిగే ప్రార్థనలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఈ సౌండ్ బాక్స్ ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తానని కొలిపాక సంపత్ పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో పాఠశాలకు అవసరమైన మరిన్ని సౌకర్యాలను సమకూర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. సౌండ్ బాక్స్ అందించిన కౌన్సిలర్‌కు ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల అవసరాన్ని గుర్తించి సౌండ్ బాక్స్ ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యశాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య, గంగుల సతీష్, భూతగడ్డ తిరుపతి, వేల్పుల రాజేశం, మోటం శంకర్, ఆశాలు, వేల్పుల సంతోష్, గంగుల సంతోష్, కొలిపాక రాము, కొలిపాక గంగారాజు తదితరులు పాల్గొన్నారు.



డిపోలో బహుజన్ వర్కర్స్ యూనియన్ ప్రచారం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

ఈ నెల 9వ తేదీన జరగనున్న ఆర్టీసీ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో కోరుట్ల డిపోలో బహుజన్ వర్కర్స్ యూనియన్ తరఫున తీన్మార్ మల్లన్న బలపరిచిన బహుజన్ వర్కర్స్ యూనియన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని బహుజన్ వర్కర్స్ యూనియన్ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు టీఆర్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల హన్మండ్లు, జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న నేతృత్వంలో, జిల్లా మహిళా అధ్యక్షురాలు కోసగంటి జ్యోతి, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు ఎన్నం రాజశేఖర్ ఆధ్వర్యంలో బహుజన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. కుమార్ కుర్మ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కేశరపు కోమల, రాష్ట్ర కార్యదర్శి డి రామచంద్రం లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. కుమార్ కుర్మ మాట్లాడుతు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అనుబంధ బహుజన్ వర్కర్స్ యూనియన్‌కు కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆర్టీసీ కార్మికులను కోరారు. బహుజన్ వర్కర్స్ యూనియన్

టాటా మ్యాజిక్ ఆటో, ఆర్టీసీ బస్సు ఢీ

ప్రమాదంలో ఇద్దరు విద్యార్థినీలకు, డ్రైవర్ కు తీవ్ర గాయాలు, 7గురికి గాయాలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల శివారులో టాటా మ్యాజిక్, ఆర్టీసీ బస్సు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్, విద్యార్థినిలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులతో వెళ్తున్న టాటా మ్యాజిక్ వాహనాన్ని ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుమారు 10 మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు.కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీచైతన్య ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి ప్రత్యేక తరగతులు ముగించుకుని విద్యార్థులు టాటా మ్యాజిక్ వాహనంలో కథలాపూర్ మండలానికి బయలుదేరారు. కోరుట్ల శివారు ప్రాంతానికి చేరుకోగానే, ఆర్టీసీ బస్సు మరో వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి విద్యార్థుల వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్

కంపెనీ వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలి

36!! వాటా ఎలాంటి కోతలు లేకుంటే కార్మికులకు చెల్లించాలి

హామీల అమలులో గుర్తింపు సంఘాలు పూర్తిగా విఫలం

టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి

రామగిరి ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో ఐఎన్టీయూసీ యూనియన్ కార్మికులకు ఐదు గ్యారెంటీ ల పేరుతో 30కి పైగా హామీలను ఇచ్చి కాలపరిమితి ముగిసే వరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చగా పూర్తిగా వైఫల్యం చెందిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆర్జీ త్రీ డివిజన్ జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో సింగరేణి గత ఆర్థిక సంవత్సరం వచ్చిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున సెంట్రల్ మరియు డివిజన్ నాయకులు కార్మికులతో ధర్నా ,నిరసన కార్యక్రమాన్ని నిర్వహించగా టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి జాయింట్ సెక్రటరీలు దేవా శ్రీనివాస్ పాశం శ్రీనివాస్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఈసంపల్లి రమేష్ , మాదారపు కేశవరావు,గట్టు శ్రీనివాస్ ,బోయినపల్లి శ్రీకాంత్ రావు, ఊరడి రమేష్ తదితరులు పాల్గొనగా జిఎం కార్యాలయం గేటు ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సింగరేణి వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని అట్టి లాభాలలో 36!! వాటా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మిర్యాల రాజి రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని, సమస్యలను పరిష్కరిస్తామని నమ్మ బలికిన ఐఎన్టీయూసీ యూనియన్ మరియు కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి రెండు సంవత్సరాల కాల పరిమితి ముగిసిపోయినప్పికీ నేటి వరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేపోయారన్నారు. ఐదు గ్యారెంటీ ల పేరుతో కార్డులను ముద్రించి కార్మికులకు ఆశ చూపిన నాయకులు అందిన కాడికి దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు తప్ప కార్మికుల సంక్షేమానికి ఏ మాత్రం పాటుపడడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సింగరేణి ఉన్నతాధికారులకు సైతం విలువ లేకుండా పోయిందని ఇష్టం వచ్చిన నిర్ణయాలతో కంపెనీని కుదేలు చేస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో జూన్ జూలై నెలలోనే

ఎమ్మెల్యే సంజయ్ అని కలిసిన టౌన్ ఎస్ఐ కిరణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల టౌన్ 1 ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్ జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



గెలిచిన ఆరు నెలల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ పూర్తి చేయిస్తామని, ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొంటూ, ఆర్టీసీలో 'రిమూవల్' అనే పదమే లేకుండా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు కోసగంటి శ్రీనివాస్ చారి, కోరుట్ల డిపో ఆర్ టి సి సిబ్బంది పాల్గొన్నారు



కమలాకర్, హర్షిత, మోక్షి త లకు తీవ్ర గాయాలు కాగా మరో 7గురు విద్యార్థులకు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులైన విద్యార్థులను హుటాహుటిన కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థులకు వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.



కంపెనీకి వచ్చిన లాభాలను వెల్లడించే వారని దసరాకు 15 రోజుల ముందుగానే కార్మికులకు చెల్లించారని గుర్తు చేశారు. అధికారులకు చెల్లించాల్సిన పిఆర్పి బకాయిలను మినిట్స్ నుండే తీసివేశారని తెలియజేస్తూ కంపెనీ వాస్తవ లాభాలను ప్రకటించని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి కార్మికుల అందరి మద్దతును కూడగడతామని హెచ్చరించారు . గుర్తింపు సంఘం గా ఉన్న ఏఐటియుసి ఘనంగా ఒప్పందాలు చేసుకుందామని ఊదరగొడుతున్నారు కానీ ఒప్పందాలే చేసుకుంటే నిన్న మళ్ళీ వినతి పత్రాలు ఎందుకు ఇచ్చినట్టు అని ప్రశ్నించారు. కార్మికులు ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి సంఘాల కపట మోసాలను గుర్తించారని వారిని నమ్మే స్థితిలో లేరని చైతన్యవంతమైన కార్మిక లోకం ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉందన్నారు. ఇది కాల పరిమితి కూడా ముగిసిందని ఈనెల 10వ తేదీ రోజున కోర్టులో కాలపరిమితి పై చర్చలు జరగనున్నాయని వివరించారు. కంపెనీ వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు చెల్లించేలా వినతి పత్రం ద్వారా కోరుతున్నట్లు వైస్ ప్రెసిడెంట్ సాంబయ్య వివరించారు. ఇట్టి వినతులను ముఖ్యమంత్రికి పంపిస్తామని జనరల్ మేనేజర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీలు అల్లం తిరుపతి, తిప్పారపు తేజ, దాసరి మల్లేష్, బొట్ల శివశంకర్, ఓ సి వన్ ఫిట్ సెక్రటరీలు గీటుకు శ్రీనివాస్, భోగం పూర్ణాకర్, ఓసీ టు ఫిట్ సెక్రెటరీ వేముల రవిశంకర్, ఎల్ పి పిట్ సెక్రెటరీ వివి గౌడ్, ఎస్ ఎన్ పి సి పిట్ సెక్రెటరీ దేవరకొండ తిరుపతి,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు సైన్ల సత్యనారాయణ వీరవోని సంతోష్, కొప్పుల సురేష్, పూసాల శేఖర్, గొరై క్రాంతి, శ్రీనివాస్, చంద్రయ్య, డివిజన్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు సుద్దాల తిరుపతి,పొన్నం సదయ్య , రాజా గౌడ్, ప్రదీప్, శ్రీకాంత్ , వేగోళపూ రవీందర్ మాదాసి చంద్రయ్య, తోట రవి, వేణు, మహేందర్, మహేష్, బాబురావు, ఇజ్జగిరి భూమయ్య, గంధం శ్రీనివాస్,సదానందం, తదితరులున్నారు

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ను కలిసిన నూతన

అన్నిక్రైన్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:నూతనంగా ఎన్నికైన జగిత్యాల జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు శుభాకాంక్షలు తెలిపారు.



సింగరేణి ఓసి 5 భూసేకరణ పరిహారం లో అవకతవకలుభూమి లేకున్నా రికార్డుల్లో ఎకరాల కొద్దీ భూమి నమోదు సుమారు రూ.23.25 లక్షల పరిహారం కాజేసే ప్రయత్నం ఆర్ జి వన్ జిఎం ను ఆశ్రయించిన బాధిత రైతులు

రామగిరి ప్రభాతవార్త :



రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో సింగరేణి ఓసి 5 భూసేకరణ వ్యవహారంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. తమకు చెందాల్సిన భూములు, పరిహారం ఇతరుల పేర్లపై నమోదు చేసి పరిహారం కాజేసే ప్రయత్నం జరుగుతోందని పలువురు బాధిత రైతులు ఆరోపిస్తూ అధికారులకు ఫిర్యాదు చేశారు.రైతుల ఆరోపణల ప్రకారం.. గతంలో మంథని, అనంతరం రామగిరి మండలాల్లో ధరణి ఆపరేటర్‌గా పనిచేసిన అవునూరి రవి ప్రస్తుతం కమాన్‌పూర్ మండలంలో ధరణి ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. ముస్త్యాల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 378లో రవికి ఎలాంటి భూమి లేకపోయినప్పటికీ, ఆయన పేరుపై రెండు ఎకరాలు, ఆయన భార్య పేరుపై 20 గుంటల భూమిని సర్వేలో నమోదు చేయించుకున్నారని రైతులు ఆరోపించారు.అదేవిధంగా రెవెన్యూ అధికారుల సహకారంతో భూములు లేని మరికొందరి పేర్లపైనా భూములు నమోదు చేయించినట్లు వారు పేర్కొన్నారు. ఈ విధంగా సుమారు 10 ఎకరాల వరకు భూమిని అక్రమంగా రికార్డుల్లో నమోదు చేసి, సింగరేణి సంస్థ నుంచి అందే పరిహారం పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.రూ.23.25 లక్షల పరిహారంపై వివాదంఓసి 5 భూసేకరణలో భాగంగా సింగరేణి సంస్థ నుంచి అందాల్సిన సుమారు రూ.23,25,000 పరిహారాన్ని అసలైన భూయజమానులకు కాకుండా అక్రమంగా పేర్లు నమోదు చేసుకున్న వ్యక్తులు పొందే అవకాశం ఉందని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భూములకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించి, వాస్తవ హక్కుదారులను గుర్తించి మాత్రమే పరిహారం చెల్లించాలని వారు కోరుతున్నారు.బహిరంగంగా రీసర్వే చేయాలని ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అప్పట్లో నిర్వహించిన సర్వేలపై, వాటికి సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ అధికారులపై విచారణ చేపట్టాలని కోరుతున్నారు. సర్వేలో ప్రత్యక్షంగా పాల్గొనకుండా అక్రమంగా భూములు నమోదు చేయించుకున్న వ్యక్తులు, వారి వెనుక ఉన్న బినామీలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్, సింగరేణి అధికారుల సమక్షంలో, పత్రికా ప్రతినిధులు, ప్రజల సమక్షంలో బహిరంగంగా రీసర్వే నిర్వహించాలని రైతులు డిమాండ్ చేశారు. అక్రమంగా భూములు నమోదు చేసుకున్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుని, అసలైన రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఈ నేపథ్యంలో బాధిత రైతులు మంగళవారం సింగరేణి ఆర్ జీ వన్ జనరల్ మేనేజర్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. భూసేకరణ, సర్వే, పరిహారం చెల్లింపుల విషయంలో సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసి న్యాయం చేస్తామని జిఎం హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

జోగాపూర్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సభ

చందుర్తి : ప్రభాతవార్త



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో మంగళవారం సభ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో ప్రతి మంగళవారం గ్రామపంచాయతీ పాలకవర్గం.విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో రాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు. గర్భవతులకు, బాలింతలకు మంచి పౌష్టికాహారాన్ని అందివ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఆరోగ్యలక్ష్మి ద్వా అందచేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం. అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీధర్. ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ. ఉప సర్పంచ్ గంట మల్లేశం. అంగన్వాడి ఉపాధ్యాయులు రమాదేవి మోనిక. పిల్లల తల్లులు పాల్గొన్నారు.